ప్రజాశక్తి

శనివారం 11 నవంబర్ 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



నిరసననుద్దేశించి మాట్లాడుతున్న సయ్యద్ హనీఫ్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

- పాలస్తీనాకు భారతదేశం సంఘీభావం ప్రకటించాలి
- ఒంగోలులో వామపక్షాల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఆపాలని, భారత ప్రభుత్వం పాలస్తీనాకు సంఘీభావం ప్రకటించి మద్దతుగా నిలవాలని వామపక్షాల నేతలు డిమాండ్ చేశారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలని కోరుతూ ఒంగోలు నగరం సాగర్ లాడ్జి సెంటర్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు జి రమేష్, పివిఆర్ చౌదరి అధ్యక్షత వహించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ పాలస్తీనాపై అక్రమంగా దాడి చేయడానికి తీవ్రంగా ఖండించారు. భారత ప్రభుత్వం పాలస్తీనాకు అండగా సంఘీభావం తెలిపి సహాయం చేయవలసిందిగా వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం యుద్ధాన్ని సష్టించడం ఆయుధాలు అమ్ముకోవడం, ఆ దేశ సంపదను కొల్లగొట్టే పనిలో ఉందన్నారు. ఇందులో భాగంగా ఇజ్రాయిల్‌కు మద్దతుగా ఉందని, ఐక్యరాజ్యసమితి చెప్పిన విధంగా పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) జిల్లా నాయకులు ఎంఎస్ సాయి, ఎస్.లలితకుమారి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి రఘురాం, ఒంగోలు నగర నాయకులు దామా శ్రీనివాసులు, తంబి శ్రీనివాసులు సిపిఐ జిల్లా నాయకులు ఎస్‌డి సర్దార్, టౌన్ నాయకులు లక్ష్మయ్య, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎల్ రాజశేఖర్ పాల్గొన్నారు.

గ్రామాలకు చేరని 'జల'జీవన్

- నత్తనడకన జలజీవన్ మిషన్ పనులు
- ఈ పథకం కింద జిల్లాకు రూ.470 కోట్ల నిధులు
- నేటికి పూర్తయిన పనుల విలువ రూ.17.11 కోట్లు



ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా జిల్లాలో చేపట్టిన జలజీవన్ మిషన్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. జిల్లాలో ప్రతి ఇంటికీ 2024 నాటికి మంచినీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వాలనే ధ్యేయంతో జిల్లాలో 1,403 పనులు చేపట్టేందుకు రూ.470 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగింది. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నిధులతో చేపట్టిన జలజీవన్ మిషన్ పనులు జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ నేతృత్వంలో చేపట్టారు. రెండేళ్లుగా సదరు పనుల్లో పురోగతి లేకుండా పోయింది. జిల్లాకు మంజూరయిన 1,403 పనుల్లో రూ.47.62 కోట్ల విలువైన 338 పనులు మాత్రమే ముందస్తుగా చేపట్టారు. ఈ పనులకు టెండర్లు పిలిచినప్పటికీ పనులు అరకొరగా సాగుతూ వచ్చాయి. ఇందులో 10 పనులు నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. 338 పనులకు సంబంధించి ఇప్పటివరకు రూ.17.11 కోట్ల విలువైన 245 పనులు మాత్రమే పూర్తయ్యాయి.

కేంద్రప్రభుత్వం చేపట్టిన జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా రాష్ట్రప్రభుత్వ వాటా ధనంతో ఈ పనులు చేపట్టారు. కేంద్రం నుంచి నిధులు వచ్చినప్పటికీ ప్రారంభంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధుల విడుదలలో జాప్యం జరిగింది. అధికారులు పనులు ప్రారంభించేందుకు టెండర్లు పిలిచినప్పటికీ కాంట్రాక్టర్లు పనులు చేపట్టేందుకు ముందుకు రాలేదు. బిల్లుల మంజూరులో నెలకొన్న విపరీత జాప్యం వల్ల వారు ముందుకు రాలేదు. గత కొంతకాలంగా బిల్లులు మంజూరవుతున్న నేపథ్యంలో పనుల్లో కొంత కదలిక వచ్చింది. జిల్లాలోని కొన్ని డివిజన్లలో అధికారుల అలసత్వం వల్ల పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తోంది.

జిల్లాలో అధికంగా ఉన్న ▶ 2లో

బాపట్ల జిల్లాలో జల్‌జీవన్ పనుల వివరాలు

నియోజకవర్గం	మంజూరైన పనులు	విడుదలైన నిధులు	పూర్తయినవి..	మంజూరైన బిల్లులు
అద్దంకి	58	రూ.17.69 కోట్లు	11	రూ.1.79 కోట్లు
బాపట్ల	33	రూ.5.98 కోట్లు	27	రూ.3.09 కోట్లు
చీరాల	29	రూ.4 కోట్లు	16	రూ.1.59 కోట్లు
పర్చూరు	58	రూ.9.18 కోట్లు	44	రూ.3.43 కోట్లు
రేపల్లె	123	రూ.8.60 కోట్లు	113	రూ.5.52 కోట్లు
వేమూరు	37	రూ.2.09 కోట్లు	34	రూ.97 లక్షలు
మొత్తం	338	రూ.47.62 కోట్లు	245	రూ.16.42 కోట్లు

ఎస్ఐ వేధింపులు తాళలేక..

వికలాంగుడు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-భట్టిప్రోలు, కొల్లూరు

కొల్లూరు ఎస్ఐ రాజ్యలక్ష్మి వేధింపులు తాళలేక ఓ వికలాంగుడు ఆత్మహత్యకు యత్నించిన ఘటన శుక్రవారం వెలుగుచూసింది. భట్టిప్రోలు మండలం, కోళ్లపాలెం గ్రామానికి చెందిన వికలాంగుడు మెరుగు కిరణ్‌కుమార్ తండ్రి కిషోర్ ఇటీవల చంద్రబాబు బెయిల్‌పై విడుదల సందర్భంగా సోషల్‌మీడియాలో న్యాయం గెలిచిందనే పోస్టును పోస్ట్ చేశాడు. దీంతో స్పందించిన కొల్లూరు మండలం, తిప్పలకంట గ్రామానికి చెందిన కొందరు వైసిపి నాయకులు ప్రతిగా పోస్టులు చేశారు. వీరి మధ్య కొంత వివాదం చోటు చేసుకుంది. కిషోర్‌తో పాటు మరో వ్యక్తి కలిసి తిప్పలకట్ట గ్రామానికి వెళ్లి పోస్టులకు ప్రతిస్పందించిన వైసిపి కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారు. దీంతో కిషోర్‌తో పాటు మరొక వ్యక్తిపై కొల్లూరు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. ఈ ఘటన ఈ నెల 3న జరిగింది. అప్పటి నుండి కిరణ్‌కుమార్ తండ్రి అందుబాటులో లేరు. దీంతో ఎస్ఐ రాజ్యలక్ష్మి ప్రతిరోజూ కోళ్లపాలెం గ్రామానికి వచ్చి కిరణ్‌కుమార్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపిస్తున్నారు. మీ తండ్రి ▶ 2లో



బాధితుడిని పరామర్శిస్తున్న నక్కా ఆనందబాబు

'ప్రకాశం'లో పోటీకే శిద్దా ఆసక్తి

- పశ్చిమాన ఏదో స్థానం వైశ్యకోటాలో ఇవ్వాలని విన్నపం
- అద్దంకిలో అధిష్టానం ప్రతిపాదనపై సుముఖంగా లేని వైనం
- వైసిపిలో టిక్కెట్ల వ్యవహారంపై కొనసాగుతున్న తర్జనభర్జన



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

'ప్రకాశం జిల్లాలోనే పోటీ చేస్తా.. ఇస్తే వైశ్యుల కోటాలో జిల్లాలోనే పశ్చిమాన ఏదో స్థానంలో అవకాశం కల్పించండి..' అని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నారు. ఆయన సన్నిహితులు కూడా ఇక్కడే అవకాశం కల్పించాలని ఆశిస్తున్నారు. కొద్ది రోజులుగా ఆయన రాజకీయ భవితవ్యంపై తర్జనభర్జన కొనసాగుతోంది. అద్దంకిలో పోటీ చేయాలని అధిష్టానం ఓ ప్రతిపాదన ఇటీవల ఆయన ముందుంచింది. అయితే ఉన్నపళంగా కొత్తగా మరొక నియోజకవర్గంలో పోటీపై ఆయన సముఖంగా లేరు. అక్కడ పార్టీలో ఇన్‌ఛార్జిగా చైతన్య ఉన్నారు. ఆయన్ను కాదన్నాక తలెత్తే పరిస్థితులతో పాటు ప్రత్యర్థి సీనియర్ ఎమ్మెల్యే కావడంతో కొత్తగా అక్కడకు వెళ్లి పోటీ అనేది సంక్లిష్టంగా ఉంటుందనే భావనలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఉన్నారు. అన్ని వైపులా ఆలోచించి అద్దంకిలో పోటీకి ఆయన వెనుకడుగులోనే ఉన్నారు. అయితే శిద్దాతో ఎక్కడో చోట పోటీ చేయించే యోచనలో అధిష్టానం ఉంది. ఎందుకంటే పార్టీపరంగా సీనియారిటీ కన్నా అభ్యర్థిగా సామాజిక, ఆర్థిక విషయాల్లో ప్రాధాన్యతలున్నాయి. అందుకే అధిష్టానం శిద్దా రాఘవరావు విషయంలో జిల్లా అనేది చూడకుండా అద్దంకి ప్రతిపాదన తెచ్చింది. అయితే పోటీ ఒక్కటే కాదు కదా? గెలుపు అంశాన్ని కూడా బేరీజు వేసుకోవాలనే యోచనలో శిద్దా శిబిరం ఉంది. ఆయన కూడా రాజకీయాల్లో అనేక పదవులు అధిష్టించారు. తెలుగుదేశంలోనూ కీలక బాధ్యతలు చేపట్టి విజయవంతంగా నిర్వర్తించారు. మంత్రిగా ఐదేళ్లు కొనసాగారు. వైశ్యుల్లో రాష్ట్రంలోనే ప్రముఖ నేతగా ఎదిగారు. గత ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీచేయాల్సి ఉండగా అనివార్య పరిస్థితుల్లో ఒంగోలు పార్లమెంటుకు పోటీ చేశారు. అదీ ఆయన బలవంతంగానే పార్టీ ఆదేశాల మేరకు పోటీ తథ్యమైంది. ప్రతికూల ఫలితం చూడాల్సి వచ్చింది. దీంతో ఇప్పుడు ఆయన వెనుకాముందూ ఆలోచించుకొని రంగంలోకి దిగే ఆలోచనలో గట్టిగా ఉన్నారు. ఎక్కడ పోటీ చేసినా ఆయన రాజకీయ భవితవ్యం, ప్రతిష్ట దెబ్బతినకుండా ఉండాలన్నదే ఆయన భావనగా ఉందని శిద్దా రాఘవరావు సన్నిహితులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోనే పశ్చిమాన ఏదో ఒక నియోజకవర్గంలో వైశ్యుల కోటాలోనే ఇస్తే బాగుంటుందనే అభిప్రాయంలో ఉన్నారు. ఆయన మూడు నియోజకవర్గాలపై ▶ 2లో

విజయవంతంగా చెకుముకి సైన్స్ సంబరాలు

జిల్లావ్యాప్తంగా సైన్స్ టెస్ట్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జెవివి ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు జిల్లా కేంద్రమైన ఒంగోలు సహా సంతనూతలపాడు, చీమకుర్తి, పొదిలి, కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం, వై.పాలెం, దర్శి, కొండపి అన్ని మండలాల్లో శుక్రవారం విజయవంతంగా నిర్వహించబడ్డాయి. జిల్లావ్యాప్తంగా 400 ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలకు చెందిన 28 వేల మంది విద్యార్థులు ఈ చెకుముకి సైన్స్ టెస్ట్‌కు హాజరయ్యారన్నారు. ఈ చెకుముకి సైన్స్ సంబరాల సందర్భంగా వివిధ పాఠశాలల్లో మండల విద్యాధికారులు, డాక్టర్లు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్సు ఉపాధ్యాయులు జన విజ్ఞానవేదిక నాయకులు పాల్గొన్నారు. 'ప్రపంచ సైన్స్ దినోత్సవం' రోజు జరుగుతున్న చెకుముకి సైన్స్ సంబరాల ప్రాధాన్యత, శాస్త్రీయ దక్పథం, మూఢనమ్మకాల నిర్మూలన, సైన్స్-శాంతి-అభివృద్ధి, తార్కిక బుద్ధి వంటి వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండల/పట్టణ స్థాయి చెకుముకి పరీక్షలు ఈ నెల 30న, జిల్లా స్థాయి డిసెంబర్ 17న, రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2024 జనవరి 27, 28 తేదీలలో జరుగనున్నట్లు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రకాశ్ తెలియజేశారు.



ఒంగోలులో చెకుముకి సైన్స్ టెస్ట్ పత్రాలను ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు

గ్రామాలకు చేరని 'జల'జీవన్

(మొదటిపేజీ తరువాయి)

సముద్రతీర ప్రాంతంలోని ప్రజలు తాగునీటి సమస్యను చాలాకాలంగా ఎదుర్కొంటున్నారు. రొయ్యల చెరువుల వల్ల సముద్రంలో ఆటుపోట్ల కారణం గా తీరంలోని భూగర్భజలాలు ఉప్పునీరుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో జల్‌జీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పథకాల ద్వారా గ్రామీణప్రాంత ప్రజలకు మంచినీటి కుళాయిల ద్వారా తాగునీరు లభిస్తుంది. దీంతో పాటు నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీలకు కూడా జల్‌జీవన్ మిషన్ ద్వారా తాగునీరు చేరాల్సి ఉంది. జిల్లాలో రూ.5 లక్షల లోపు విలువైన 156 పనులను నామినేషన్ పద్ధతిలో చేపట్టడానికి అవకాశం ఉంది. అలాగే రూ.40 లక్షల విలువ చేసే పనులకు అనుమతి ఇచ్చే అధికారం జిల్లాస్థాయి అధికారులకు ఉంది. స్థానికంగా పనులు త్వరితంగా చేపట్టేందుకు అవకాశం ఉన్నప్పటికీ అనుమతులు ఇవ్వడంలో జాప్యం నెలకొంటున్నట్లు తెలుస్తోంది. జిల్లా అధికారుల నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో 256 జల్‌జీవన్ మిషన్ పనులు మొదలు కాని పరిస్థితి నెలకొంది. అలాగే జిల్లాలో 17,451 గహాలకు జల్‌జీవన్ ద్వారా కొళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు 1,574 కనెక్షన్లు మాత్రమే ఇచ్చారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో రూ 21.43 కోట్ల విలువైన 83 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. 10 పనులు ఇంకా ప్రారంభం కాలేదు. పూర్తయిన పనులకు సంబంధించి రూ.69.55 లక్షల బిల్లులు విడుదల కావలసి ఉంది.

అధికారులపై కలెక్టర్ ఆగ్రహం

ఇటీవల కలెక్టర్ రంజిత్‌బాషా జలజీవన్ మిషన్ పనుల విషయమై జరిగిన సమీక్షలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు చేపట్టిన 338 పనులు పోనూ మిగిలిన 1,065 పనులకు టెండర్ల దశ పూర్తికాకపోవడం గురించి కలెక్టర్ ప్రశ్నించారు. అధికారులు పనిచేయకుండా సాకులు చెప్పడం మానాలని సున్నితంగా మందలించారు. జల్‌జీవన్ పనుల్లో విపరీతజాప్యం చోటుచేసుకుంటున్న నేపథ్యంలో రానున్న వేసవినాటికి అయినా గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచినీటి కుళాయి కనెక్షన్లు ఇచ్చేందు కోసం కమ్యూనిటీ కాంట్రాక్ట్ విధానంలో అయినా పనులు చేపట్టడానికి అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది.

ఎస్ఐ వేధింపులు తాళలేక..

(మొదటిపేజీ తరువాయి)

ఆచూకీ చెప్పాలని అడుగుతున్నారు. ఎస్ఐ నిత్యం వేధిస్తున్నారని.. మనస్తాపానికి గురైన కిరణ్ కుమార్ రెండు రోజుల క్రితం పురుగుమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. దీంతో అతడిని మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతున్న కిరణ్‌కుమార్‌ను మాజీ మంత్రి నక్కా ఆనందబాబు శుక్రవారం పరామర్శించారు. బాధితుడికి భరోసాను కల్పించి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ మేరకు జరిగిన ఘటన వివరాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఐ రాజ్యలక్ష్మి వేధింపులు తాళలేకే ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు కిరణ్‌కుమార్ తెలిపారు. కిరణ్‌కుమార్ వెల్లటూరులో వెల్డింగ్‌షాపులో పని చేస్తుంటాడు.

ఎస్ఐని సస్పెండ్ చేయాలి

కొల్లూరు ఎస్ఐ రాజ్యలక్ష్మిని సస్పెండ్ చేయాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు గోగన ఆదిశేషు డిమాండ్ చేశారు. కొల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో దివ్యాంగుడును చిత్రహింసలకు గురి చేయడంతో హింసను తట్టుకోలేక ఆత్మాహత్యా యత్నం చేశారని, ప్రస్తుత వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. వికలాంగుడు అని కూడా చూడకుండా చిత్రహింసలకు గురి చేసిన ఎస్సై పై గుంటూరు రేంజ్ ఐజి, బాపట్ల జిల్లా ఎస్పీ తక్షణమే విచారణ చేపట్టి విధులు నుంచి తొలగించాలని కోరుతున్నామన్నారు.

'ప్రకాశం'లో పోటీకే శిద్దా ఆసక్తి

(మొదటిపేజీ తరువాయి)

దృష్టి సారించారని సమాచారం. గతంలో పోటీ చేసిన దర్శి స్థానంలోనే అవకాశం కల్పించాలని అధిష్టానం పెద్దలను మొదటగా కోరారు. అయితే అక్కడ అభ్యర్థి నిర్ణయం వేరుగా ఉందని స్పష్టంగా చెప్పారు. అ తర్వాతే అద్దంకి విషయం ఆయన ముందుంచింది. దానిపై ఆసక్తి లేదని చెబుతున్నారు. అధిష్టానం ఆదేశిస్తే తప్పదనే చర్చను ముందుకు తెస్తున్నా అదీ బలవంతపు నిర్ణయంగానే భావిస్తున్నారు. అదే సమయంలో జిల్లాలో మార్కాపురం, గిద్దలూరు స్థానాల్లో వైశ్యుల కోటాలోనే అవకాశం కల్పిస్తే జిల్లా అంతటా వైశ్య సామాజికవర్గం నుంచి సానుకూలత వస్తుంది కదా? అనే చర్చను శిద్దా అనుయాయులు ముందుకు తెస్తున్నారు. మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లో వైశ్యులు కూడా ఈ ప్రతిపాదనను తెరపైకి తెస్తున్నారు. గిద్దలూరులో సిట్టింగ్ ఎమ్మెల్యేగా అన్నా రాంబాబు ఉన్నారు. ఆయనకు తిరిగి టిక్కెట్టు ఇస్తే మంచిదే.. మార్పు అనివార్యమైతే గిద్దలూరులోనే అవకాశం కల్పించాలని శిద్దా రాఘవరావు యోచిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో తనకు సానుకూలంగా ఉందని భావిస్తున్నారు. ఈ చర్చంతా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు అధిష్టానం పెద్దల ముందుంచారు. అధిష్టానం శిద్దా ప్రతిపాదనలను పరిశీలిస్తోందని కూడా చెబుతున్నారు. మాజీ మంత్రి బాలినేని కూడా శిద్దాకు సానుకూలంగానే ఉన్నారు. ఎందుకంటే అద్దంకి ప్రతిపాదన బాలినేని చేయలేదు. జిల్లాలోనే పోటీ చేసే అవకాశం కల్పిస్తామని పార్టీలో చేరేసమయంలో హామీ ఇచ్చారని శిద్దా పలుసార్లు గుర్తుచేశారు. ఇక అద్దంకిలో పోటీకి శిద్దా ఇప్పటికీ వెనుకాడుతున్నారు. అక్కడ పోటీకి ససేమిరా అంటే జిల్లాలో పశ్చిమాన ఏదోస్థానంలో అవకాశం కల్పిస్తారా? శిద్దా విషయంలో మరో ప్రత్యామ్నాయ ఆలోచన ఏమైనా చేస్తారా? అనేదీ చూడాలి. జిల్లాలో ఇప్పుడు వైశ్యుల ఓట్లు శిద్దాతోనే ముడిపడి ఉన్నాయి. ఇక ఉమ్మడి ప్రకాశం జిల్లాగా చూసుకున్నా 12 నియోజకవర్గాల్లో ఒక్కరికే వైశ్యులకు అవకాశం కల్పించే వీలుంటుంది. అది ఎవరికనేదీ అధిష్టానం నిర్ణయంగానే చూడాలి. గిద్దలూరులో రాంబాబుకు ఇస్తే ఓకే లేకుంటే శిద్దాకు తప్పకుండా అవకాశం కల్పించాలనే వాదనను వైశ్యవర్గాలు ఇప్పుడు ముందుకు తెస్తున్నాయి. గిద్దలూరును చర్చలోకి తీసుకువస్తున్నారు. శిద్దా మాత్రం జిల్లాను వీడే యోచనలో కనిపించడం లేదు.

పాస్‌పోర్టు పోయినది

బాపట్లజిల్లా, ఇంకొల్లు మండలం ఇంకొల్లు లోని రామ్‌నగర్ కాలనీ నివాసి అయిన నేను అనగా షేక్ నూర్‌బాషా, తండ్రి కాలేషావలికి చెందిన పాస్‌పోర్టు నెం : ఎల్22443834కలదు. సదరు పాస్ పోర్టు ది : 25-09-2023 నా ఇంకొల్లు మెయిన్ రోడ్డు లోని జిరాక్స్ సెంటర్ నుండి రామ్‌నగర్ ఇంటికి వెళ్ళుతుండగా మార్గమధ్యలో పోయినది. సదరు పాస్‌పోర్ట్ ఎంత వెతికినా కనబడలేదు. కావున నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల క్రింది నా చిరునామాకు చేర్చవలసనిదిగా ప్రార్థన

ఇట్లు
షేక్ నూర్‌బాషా తండ్రి: కాలేషావలి
రామ్‌నగర్, ఇంకొల్లు, బాపట్ల జిల్లా
సెల్ : 8555005171

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT CHIRALA.

I.A.No:115 /2022
in
O.S.No.25/2022

Between:
Shaik Salam ..... Petitioner/Plaintiff
And
Perla Aruna and others ....Respondents/Defendants.

To,
1) Perla Aruna, W/o. Venkata Subramanyeswara Gupta.
2) Perla Venkata Pavan Kumar, S/o. VenkataSubramanyeswara Gupta.3)Perla Raghava Guptha, S/o. Venkata Subramanyeswara Gupta.
4) Maddala Srilakshmi Padma Latha, W/o. Maddala Prudhvi Kasi Viswanadh. R/o. 1-84, Avvaru Vari Street, Chirala, Bapatla District, Prakasam District (Formerly).
5)Perla Lakshmi Kumari, W/o Raghavaiah.Respondents .No.1, 2, 3 & 5 are Residents of 20-12-145/1, Santha Bazar, Near Fruit Market. Chirala, Bapatla District, Prakasam District .(Formerly).

NOTICE

WHEREAS the above named Petitioner has made an application to this Court. You are hereby required to appear in this court in person or by a pleader duly instructed on the 15th day of November, 2023 at 10-30 AM to show cause of against the Application, failing which the said Application will be heard and determined exparte.

(By Court order)
BOYINA RAMESH BABU,
INAMPUDI PAVAN KUMAR,
ADVOCATES FOR PETITIONER CHIRALA.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 197/2022

బైళ్ల దేవదాసు .. వాది
ఎదిరి
బుట్టి ఆనంద్ అనిల్ కిరణ్ బాబు చనిపోతే
(Died his LR'S)
1)బుట్టి సుహాసిని మరియు వగైరాలు ..ప్రతివాదులు

To,

ప్రతివాదుల వివరములు

D1) బుట్టి సుహాసిని భర్త లేట్ ప్రసాద్,
వయస్సు 58 సంవత్సరాలు.
D2) బుట్టి రంజిత్ కుమార్ తండ్రి లేట్ ప్రసాద్,
వయస్సు 40 సంవత్సరాలు.
D3) బుట్టి దీప తండ్రి లేట్ ప్రసాద్,
వయస్సు 40 సంవత్సరాలు.

పై ప్రతివాదులందరి చిరునామా
ఎస్సి కాలనీ, గోపానిపల్లి గ్రామం,
కొమరోలు మండలం,ప్రకాశం జిల్లా

పై O.S లో అనగా O.S.NO: 197/2022 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు O.S లో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు O.Sలో మీ పై కోర్టు వారు 14-11-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియ జేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల సదరు దావాను కోర్టువారు పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
పి.లావణ్య,
వాది తరుపు న్యాయవాదులు,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం.9849832808

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 543/2022

చేరెడ్డి వెంకటరామిరెడ్డి ..వాది
ఎదిరి
కందుల సురేంద్రరెడ్డి .. ప్రతివాది

To,

ప్రతివాది వివరములు

కందుల సురేంద్ర రెడ్డి తండ్రి లేట్ రమణారెడ్డి,
వయస్సు 35 సంవత్సరాలు, హౌస్ నెం.
8-19-49/2, 8వ వార్డు, 19వ బ్లాక్,
ఫారెస్ట్ ఆఫీసు వెనుక వీధి,గిద్దలూరు టౌన్,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పైO.S లో అనగా O.S.NO: 543/2022 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు O.Sలో కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు O.Sలో నీ పై కోర్టు వారు 16-11-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియ జేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల సదరు దావాను కోర్టువారు పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
పి.లావణ్య,
వాది తరుపు న్యాయవాదులు,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం.9849832808

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No:333/2022
IN
O.S.No:197/2022

బైళ్ల దేవదాసు ..పిటిషనర్/వాది
ఎదిరి
బుట్టి ఆనంద్ అనిల్ కిరణ్ బాబు
(Died his LR'S)
1)బుట్టి సుహాసిని మరియు వగైరాలు
..రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,

రెస్పాండెంట్స్ / ప్రతివాదుల వివరములు

R1) బుట్టి సుహాసిని భర్త లేట్ ప్రసాద్,
వయస్సు 58 సంవత్సరాలు.
R2) బుట్టి రంజిత్ కుమార్ తండ్రి లేట్ ప్రసాద్,
వయస్సు 40 సంవత్సరాలు.
R3) బుట్టి దీప తండ్రి లేట్ ప్రసాద్,
వయస్సు 40 సంవత్సరాలు.

పై రెస్పాండెంట్స్ / ప్రతివాదులందరి చిరునామా
ఎస్సి కాలనీ, గోపానిపల్లి గ్రామం,
కొమరోలు మండలం,ప్రకాశం జిల్లా.

నీ పైన I.A.NO: 333/2022 IN O.S.NO: 197/2022 పైన కనబర్చిన అడ్రస్ కు సదరు I.Aలో కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిన మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున సదరు I.Aలో మీ పై కోర్టు వారు 14-11-2023 వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరు పైన తేదీన ఉదయం గం 10.30 నిమిషాలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరయ్యి మీ ఆక్షేపణలు ఉన్న యెడల పైన తేదీన తెలియజేసుకొనవలెను. అట్లు తప్పిన యెడల సదరు పిటిషన్‌ను కోర్టువారు పరోక్షంగా విమర్శించి తీర్మానించెదరని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
దాసరి సంగీతరావు,
పి.లావణ్య,
వాది తరుపు న్యాయవాదులు,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
ఆంధ్ర ప్రదేశ్
సెల్ నెం.9849832808

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT CHIRALA.

O.S. No.25/2022.

Between:
Shaik Salam ......Plaintiff
And
Perla Aruna and others....Defendants
To
1) Perla Aruna, WoVenkata Subramanyeswara Gupta.
2) Perla Venkata Pavan Kumar, S/o. VenkataSubramanyeswara Gupta.
3) Perla Raghava Guptha, S/o. Venkata Subramanyeswara Gupta.
4) Maddala Srilakshmi Padma Latha, W/o. Maddala Prudhvi Kasi Viswanadh, R/o 1-84, Avvaru Vari Street, Chirala, Bapatla District, Prakasam District (Formerly).
5) Perla Lakshmi Kumari, W/o. Raghavaiah.Defendants No.1, 2, 3 & 5 are R/o 20-12-145/1, Santha Bazar, Near Fruit Market, Chirala, Bapatla District, Prakasam District (Formerly).

SUMMONS

WHEREAS the above named plaintiff has made an suit to this Court. You are hereby required to appear in this court in person or by a pleader duly instructed on the 15th day of November, 2023 at 10-30 AM to show cause of against the suit, failing which the said suit will be heard and determined exparte.

(By Court order)
BOYINA RAMESH BABU,
INAMPUDI PAVAN KUMAR,
ADVOCATES FOR PLAINTIFF CHIRALA.

స్థిరాస్తి వేలం ప్రకటన
మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ కమ్ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

EP No :119/2020
In
O.S.No : 408/2014

జమ్మలదిన్నె కృష్ణగీత ... Decree Holder
వర్సెస్
షేక్ సలీమ్ ....Judgement Debtor

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని తేది: 30-11-2023 ఉదయము గం. 10:30 ని.ల నుండి సాయంత్రం గం. 5.00 ని?ల లోపు ఒంగోలు ఫ్యామిలీ కమ్ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు వద్ద కోర్టువారి ఉత్తర్వుల మేరకు పై తెలిపిన ఇ.పి.లోని బాకీ వసూలు నిమిత్తం శ్రీ కోర్టువారు వేలం నిర్వహించెదరు. షెడ్యూలు ఆస్థిని కొనుగోలు చేయు ఆసక్తిగలవారు వేలం షరతులకు లోబడి వేలంపాటలో పాల్గొని షెడ్యూలు ఆస్థిని వేలంపాటలో పాడుకొన వచ్చును.

షెడ్యూలు

అయిటంనెం.1: ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్- ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ - ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ - ఒంగోలు రూరల్ గ్రామం -సర్వే. నెం. 174, 175-2803 -5/9 చదరపు గజములు స్థల మునకు హద్దులు :
తూర్పు : మున్సిపాలిటీ రోడ్డు
దక్షిణం : మంచినేని వెంకటరావు గారి ఆస్థి
పడమర: కె.కోటేశ్వరరావు గారి ఆస్థి
ఉత్తరం: నల్లమల్లి సుభద్రమ్మ మరియు ఇతరుల ఆస్ట్ కొంతభాగం మరియు మునిసిపల్ రోడ్డు.

పై తెలిపిన హద్దులలో అవిభాజ్యపు అనిర్దిష్టపు విస్తీర్ణం 16. 16 చదరపు గజముల స్థలము మాత్రమే

అయిటంనెం.2 : ప్రకాశం జిల్లా రిజిస్ట్రేషన్- ఒంగోలు సబ్ రిజిస్ట్రేషన్ - ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ - ఒంగోలు రూరల్ గ్రామం - సర్వే.నెం. 174, 175 లలోని (పై తెలిపిన అయిటం నెం. 1) నిర్మించిన గుప్తాస్ స్క్వేర్ షాపింగ్ క్లాంప్లెక్స్ లోని ఎ-బ్లాక్ లోని 1వ అంతస్థు యందు గల షాపునెం.8, విస్తీర్ణం 420 చదరపు అడుగుల ఆర్.సి.సి. నిర్మాణం నకు హద్దులు:
తూర్పు : షాపు నెం. 7
దక్షిణం: ఓపెన్ స్పేస్ ఆఫ్ కాంప్లెక్స్
పడమర: షాపు నెం. 9
ఉత్తరం: కారిడార్

పై తెలిపిన షాపుకు సంబంధించిన లోపలి అల్మారాలు, కరెంట్ ఫిటింగ్స్, కరెంట్ మీటర్, కామన్ అమినిటీస్, ఈజ్ మెంట్ రైట్స్ తో సహా-
డి.హెచ్.ఆర్ వ్యాల్యు :25,00,000/
అమ్మినవ్యాలు : 30,00,000/-
జె.డి.ఆర్ వ్యాల్యు : నాట్ గివెన్

// కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //

ఒంగోలు.
తేది: 10-11-2023 ఇట్లు
పంగులూరి గోవిందయ్య,
Decree Holder తరఫున న్యాయవాది.
ఒంగోలు

ప్రజాశక్తి 3
శనివారం 11 నవంబర్ 2023

సమస్యల పరిష్కారానికే 'స్పందన' : కలెక్టర్

ప్రజాశక్తి - టంగుటూరు

జిల్లా కేంద్రానికి రాలేని వారి కోసం ఆయా గ్రామాలలో క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం.. స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక కొండపి రోడ్డులోని సివిఆర్ ఫంక్షన్ హాలులో జగనన్నకు చెబుదాం.. స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారానికి ట్రీట్ మెంట్‌ప్లాంట్ ను ఏర్పాటు చేసి మంచినీటి సరఫరా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కారుమంచి గ్రామ సర్పంచి మన్నం శ్రీనివాస్, నాయకులు మల్లవరపు రాఘవరెడ్డి, ఆనం సత్యనారాయణ రెడ్డి, గ్రామస్తులు కలెక్టర్ కు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1977లో నిర్మించిన ఒహెచ్ఆర్ ట్యాంకు మాత్రమే గ్రామ ప్రజల మంచినీటి అవసరాలకు జీవనాధారంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇది పూర్తిగా శిథిలమై నిరుపయోగంగా ఉందని చెప్పారు. ప్రత్యామ్నాయంగా గ్రామంలో వాటర్ ఫిల్టర్ బెడ్లు నిర్మించి వాటర్ ట్రీట్ మెంట్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. శాండ్ ఫిల్టర్లతో ప్లాంట్‌ను నిర్మించి పైపులైన్ల ద్వారా ఇంటింటికీ శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయాలని కోరారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇని కలెక్టర్ ఆదేశించారు. గ్రామానికి శాశ్వత కార్యదర్శిని నియమించాలని గ్రామస్తులు విన్నవించగా సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ దినేష్ కుమార్ డిపిఒ జివి. నారాయణరెడ్డిని ఆదేశించారు. స్పందనలో మొత్తం 67 అర్జీలు వచ్చాయి. ఈ అర్జీలను నిర్దేశిత సమయంలోపు పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో అలసత్వం వహించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు సంబంధించిన బ్రోచర్ ను కలెక్టర్ దినేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కొల్లిబోయిన సంజీవరావు, జిల్లా సంయుక్త కలెక్టర్ శ్రీనివాసులు, ఒంగోలు ఆర్‌డిఒ విశ్వేశ్వరరావు, ఎంపిపి పటాపంజుల కోటేశ్వరమ్మ, ఎంపిడిఒ పి. రత్నజ్యోతి,వివిధ శాఖల అధికారులు కోటా శ్రీహరి, జి.స్వర్ణలత, ఎ. సుబ్బారావు, టి.హనుమంతరావు, త్రివిక్రమ్, తన్నీరు బాలాజీ, డాక్టర్ ప్రసాద్ బాబు, సిహెచ్ఒ మాతయ్య, తదితరులు పాల్గొన్నారు.



అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

పట్టాల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

టంగుటూరు పంచాయతీ పరిధిలోని పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీలో నెలకొన్న నివేశన స్థల పట్టాల సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల నాయకులు కలెక్టర్ దినేష్ కుమార్‌ను కోరారు. స్థానిక కొండపి రోడ్డులోని సివిఆర్ కల్యాణ మండపంలో శుక్రవారం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కలెక్టర్‌ను కలిసి పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీలోని 1,360 పట్టాలలో 700 పట్టాలను రద్దు చేస్తున్నట్లు గతంలో అధికారులు ప్రకటించినట్లు తెలిపారు. ఈ వివాదం జేసీ కోర్టులో నడుస్తున్నట్లు తెలిపారు. వెస్ట్ కాలనీ పట్టాల వివాదం పై జోక్యం చేసుకొని సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని సిపిఎం నాయకులు విజ్ఞప్తి చేశారు. పొందూరు - కొణిజేడు, పొందూరు - ఎం.నిడమలూరు గ్రామాల మధ్యలోఉన్న ఇనగలేరు, మంగలివాగులపై నేల చప్టాలు ఉన్నట్లు తెలిపారు. వర్షాలు అధికంగా పడినప్పుడు చప్టాలపై వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. నేల చప్టాల స్థానంలో హై లెవెల్ బ్రిడ్జిలను నిర్మించి సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ దినేష్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ వేశపోగు మోజెస్, నాయకులు టంగుటూరి రాము, తన్నీరు సుబ్బారావు, మల్లాల యానాది, జిజఅంకయ్య, కొల్లాబత్తిన శ్రీను పాల్గొన్నారు.

డ్రైవింగ్ స్కూల్‌కు నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి-దర్శి

డ్రైవింగ్ స్కూల్‌కు నిధులు కేటాయించాలని సిపిఎం దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరి యాత్ర బృందం దర్శి మండలంలోని వెంకటా చలంపల్లిలో నిర్మిస్తూ ఆగిపోయిన డ్రైవింగ్ స్కూల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజారక్షణ భేరి ప్రచార యాత్ర దర్శి సెంటర్లో ప్రారంభమై సాయినగర్‌లో జరిగింది. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో 2016లో రూ.18.50 కోట్ల అంచనాలతో రాష్ట్ర ప్రభుత్వం 70 శాతం, మారుతి సుజికి 30 శాతం ఖర్చు చేయాలనే లక్ష్యంతో ఫిల్లర్లు వేసి మధ్యలోనే వదిలేసి నిలిపివేశారని అన్నారు. ప్రకాశం, నెల్లూరు, కడప, కర్నూలు జిల్లాలకు చెందిన యువతకు ప్రత్యక్షంగా 19,500 మందికి, పరోక్షంగా 40 వేల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు. వెంటనే నిధులు కేటాయించాలని కోరారు. యాత్ర దర్శి నియోజకవర్గంలో మూడు రోజులు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందు వెంకటేశ్వరరావు, జాను, పుల్లయ్య, సీహెచ్ ఆదినారాయణ, పిచ్చయ్య, బాషా తదితరులు పాల్గొన్నారు.



నిర్మాణంలోనున్న డ్రైవింగ్ స్కూల్‌ను పరిశీలిస్తున్న సిపిఎం బృందం

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాశక్తి-దర్శి

మండల పరిధిలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై ఇతర పాఠశాలలకు వెళ్తున్న ఉపాధ్యాయులను శుక్రవారం సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గురుప్రసాద్ అధ్యక్షతన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా గురుప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన అందించడంలో కీలకపాత్ర పోషించారన్నారు..ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ రమణారెడ్డి, శ్రీశైలం, శ్రీనివాసులు, రవి, సుభాషిణిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'ఐకిడ్స్' లో ముందస్తు దీపావళి వేడుకలు


ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని ఐకిడ్స్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ షేక్ రజియా, ప్రిన్సిపల్ షేక్ షరీఫ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీపావళి పర్వదినం ప్రాముఖ్యత గురించి చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మద్దిశెట్టికి సన్మానం

ప్రజాశక్తి-దర్శి

తాళ్లూరు మండలం మన్నేపల్లి సొసైటీ అధ్యక్షుడిగా తురక పాలెంకు చెందిన కుమ్మిత జయరామిరెడ్డి నియ మితుల య్యాడు. తన నియామకానికి కృషి చేసిన దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. తాళ్లూరు జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యేను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరక్టర్ అంజలి ప్రసాద్‌రెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, వైసిపి నాయకుడు యలమందరెడ్డి, కౌన్సిలర్ వీసీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న జయరామిరెడ్డి

పేదల సంక్షేమానికి కృషి : ఆళ్ల

ప్రజాశక్తి-కొత్తపట్నం

పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు సచివాలయ మండల కన్వీనర్ ఆళ్ల రవీంద్రర్‌రెడ్డి తెలిపారు. కొత్తపట్నం-2 సచివాలయం వద్ద రాష్ట్రానికి జగనే కావాలి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పేదల్లో పురోగతిని సాధించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. అమ్మఒడి, విద్యా దీవెన, రైతు భరోసా, డ్వాక్రా మహిళలకు వివిధ రకాల పథకాలు, వైస్ఆర్ ఆరోగ్యశ్రీ, వైఎస్ఆర్ చేయూత, మత్స్యకార భరోసా తదితర పథకాల అమలు జగన్‌కే సాధ్యమని తెలిపారు. రాబోయే కాలంలో జగన్‌ను ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటే ఆంధ్ర రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మళ్లీ సిఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి బాల చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి అల్లెయ్య, వెలుగు సిసి రామారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అత్తపై అల్లుడు దాడి

ప్రజాశక్తి - చీరాల



దాడిలో గాయపడిన అక్కలదేవి

మద్యానికి బానిసైన భర్త వేధింపులు తాళ లేక భార్య పుట్టింటికి వెళ్లింది. తన భార్యను పంపలేదని అత్తపై అల్లుడు బీరు బాటిల్తో దాడి చేసి గాయపరిచాడు. ఈ ఘటన మండల పరిధిలోని అక్కయ్యపాలెం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. చీరాల ఏరియా వైద్యశాల అవుట్ పోస్ట్ పోలీసుల కథనం ప్రకారం... అక్కయ్యపాలెం అక్కల దేవి కుమార్తెకు పులి నరేంద్రతో వివాహమైంది. మద్యానికి బానిసైన నరేంద్ర తరచూ తన భార్యను చిత్రహింసలు పెడుతున్నాడు. దీంతో నరేంద్ర హింసను భరించలేక అతని భార్య మూడు రోజుల క్రితం పుట్టింటికి వెళ్లింది. నరేంద్ర మద్యం తాగి శుక్రవారం అక్కయ్య పాలెం వెళ్లాడు. తన భార్యను తనతో పంపించకపోతే చంపేస్తానంటూ అక్కల దేవిని బెదిరించాడు. దీంతో మాటా మాటా పెరిగింది. చివరకూ బీరు బాటిల్‌తో ఆమెపై దాడి చేశాడు. అడ్డువచ్చిన ఆమె బంధువులపై కూడా దాడికి పాల్పడ్డాడు. దాడిలో గాయపడిన అక్కల దేవిని బంధువులు చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అవుట్ పోస్ట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కంభం రూరల్

బైకు అదుపుతప్పి బోల్తా కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని ఎర్రబాలెం గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. మతుడు బేస్తవారి పేట మండలం చిన్న ఓబినేని పల్లికి చెందిన రంజిత్ రెడ్డి (39)గా పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్ఐ రాజేష్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

సంక్షేమ పథకాల జాబితా ఆవిష్కరణ

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

మండల పరిధిలోని కష్ణంశెట్టిపల్లె గ్రామంలోని మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను వైసిపి గిద్దలూరు నియోజకవర్గ కన్వీనర్ యర్రం వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఇఒఆర్‌డి, సర్పంచులు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



ఆర్అండ్ బి స్థలాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

ఆర్అండ్‌బి స్థలం పరిశీలన

ప్రజాశక్తి - పెద్ద దోర్నాల

పెద్దదోర్నాలలో ఆర్‌టిసి బస్టాండ్ నిర్మాణానికి కేటాయించి ఆర్అండ్‌బి స్థలాన్ని మార్కాపురం సబ్‌కలెక్టర్ సేతు మాధవన్ శుక్రవారం పరిశీలించారు. బస్టాండ్ నిర్మాణానికి ఆర్అండ్ బికి చెందిన 41 సెంట్ల స్థలాన్ని కేటాయించారు. ఆస్థలం సరిపోదని ఆర్‌టిసి అధికారులు తెలిపారు. దీంతో మంత్రి సురేష్ ఆదేశాల మేరకు మరో 55 సెంట్ల ఆర్అండ్‌బి స్థలాన్ని కేటాయించారు. అందులో భాగంగా ఆ స్థలాన్ని సబ్‌కలెక్టర్ సేతు మాధవన్ పరిశీలించారు. కొలతలు వేయించి హద్దులను, స్కెచ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వేణుగోపాల్, ఆర్ఐ నాగేశ్వరరావు, సర్వేయర్ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు, ఆర్‌టిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


చెకుముకి కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జెవివి నేతలు

శాస్త్రీయ దృక్పథం అవసరం

ప్రజాశక్తి - బాపట్ల

ప్రాథమిక పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథంపై అవగాహన కల్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఇఒ డి ప్రసాదరావు సూచించారు. స్థానిక సరస్వతీ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెవివి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విభాగమైన విద్యాశాఖ, సమగ్ర శిక్ష అభియాన్ సహకారంతో విద్యాశాఖ జన విజ్ఞాన చైతన్య కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించాలని అన్నారు. జెవివి రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు విడతలుగా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలు 8, 9, 10తరగతుల విద్యార్థులు లక్షల మంది చెకుముకి సంబరాలకు హాజరవుతారని తెలిపారు. చెకుముకి సంబరాలు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు వై భాస్కరరావు, ఎస్ఎంజి హై స్కూల్ హెచ్ఎం రమాదేవి, పివి ప్రసాద్, మాలతి, ఇందిరా, లావణ్య, జయ, మున్వ బేగం పాల్గొన్నారు.


జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణ లబ్దిదారులతో ఎంపిడిఒ

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - చిన్నగంజాం

జగనన్న కాలనీల్లో లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఎంపీడీఒ కె స్వరూపారని సూచించారు. మండలంలోని సంతరావూరు పంచాయతీలోని జగనన్న కాలనీ లే ఔట్ లబ్ధిదారులతో ఆమె శుక్రవారం మాట్లాడారు. అసంపూర్తిగా ఉన్న లబ్ధిదారుల వివరాలు సేకరించారు. ఆయా ఇళ్ల లబ్దిదారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఆర్థికపరంగా డిఆర్డిఏ ద్వారా రుణం ఇప్పించి ఇంటి నిర్మాణాలను పూర్తి చేస్తామన్నారు. లే ఔట్‌లో మొత్తం 52మందికి గాను 29 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. వాటిని తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈఓఆర్డి ఎన్‌విజికె మూర్తి, హౌసింగ్ ఏఈ రాజశేఖర్, పంచాయితీ కార్యదర్శి కృపారావు పాల్గొన్నారు.


సిఐ శేషగిరిరావుకు బొకే అందజేస్తున్న సూరగాని

సిఐకి సురగాని శుభాకాంక్షలు

ప్రజాశక్తి - చీరాల

ఒకటవ పట్టణ సీఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శేషగిరిరావును వైసీపీ నాయకులు సురగాని నరసింహారావు, ఆయన సోదురుడు సూరగాని చెంచుబాబు మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. స్థానిక ఒకటవ పట్టణ స్టేషన్లో సిఐను కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యల గురించి వివరించారు.

పాలస్తీనాపై మారణకాండను నిలిపివేయండి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ఇజ్రాయిల్ సేనలు పాలస్తీన ప్రజలపై నెలరోజులుగా జరుపుతున్న దారుణ మారణకాండను నిరసిస్తూ ప్రజా సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. సిపిఎం మార్టూరు, యద్దనపూడి ప్రాంతీయ మండలాల కార్యదర్శి బత్తుల హనుమంతరావు మాట్లాడుతూ పాలస్తీన ప్రజలను ఊచకోత కోస్తున్న ఇజ్రాయిల్‌కు ప్రధాని నరేంద్ర మోడీ మద్దతు పలకడం దారుణమని అన్నారు. మానవత్వం లేని రాక్షస ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉందని అన్నారు. స్వాతంత్రం వచ్చాక ఎన్నడూ లేనంతగా మైనార్టీలపై బిజెపి ప్రభుత్వం ఊచకోతకు పాల్పడుతుందని ఆరోపించారు. సిపిఐ (ఎంఎల్) రెడ్ స్టార్ కేంద్ర కమిటీ సభ్యులు మహ్మద్ బాషా మాట్లాడుతూ గతంలో గుజరాత్‌లో ముస్లింలను నరమేధం చేసిన నరేంద్ర మోడి అమెరికా మద్దతుతో రెచ్చిపోతున్న ఇజ్రాయిల్‌కు మద్దతు పలకడం దారుణమని అన్నారు. తక్షణమే పాలస్తీనాకు భారత



నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాసంఘాల సమన్వయ కమిటి నేతలు

ప్రభుత్వం సంఘీభావం తెలపాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కందిమళ్ల రామకోటేశ్వరరావు, సిపిఎం నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి, గొట్టిపాటి శేషాద్రి, ఎనికపాటి రాంబాబు, బొడెంపూడి సూరిబాబు, సిపిఐ మండల నాయకులు ఖాదర్ మస్తాన్, షఫీ, బెంజిమన్, టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు ఖాదర్ వలి మౌలాలి పాల్గొన్నారు.

దాడులు చేసే సంస్కృతి మారాలి

ప్రజాశక్తి - చీరాల

చర్చిలపై దాడులుచేసే సంస్కృతి మారాలని ప్రజావేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుమ్మడి ఏసురత్నం కోరారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశంలో ఇలాంటి పరిస్తితులు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. మండలంలోని తోటవారిపాలెం పెనుయేలు ప్రార్థన మందిరంలో పాస్టర్ రెవరెండ్ గుమ్మడి రత్న ప్రకాష్ ఆధ్వర్యంలో ఏపీ ఐక్య క్రిస్టియన్ జెఏసి నూతన కమిటీని ఎన్నుకొన్నారు. ఈసందర్భంగా సమాజ సేవకులు మోపర్తి జాన్, తహసిల్దారు జీవిగుంట ప్రభాకరరావు, గుమ్మడి రత్నప్రకాష్ మాట్లాడారు. సామాజిక హక్కులు కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కులాలు, మతాల పేరిట ప్రజలను విడదీసేవారికి దూరంగా ఉండాలని అన్నారు. ఐక్య క్రిస్టియన్ జేఏసి క్రైస్తవుల మధ్య ఐక్యమత్యం పెంచేందుకు కృషి చేస్తుందని అన్నారు. బాపట్ల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా మోపర్తి జాన్, సంఘ సేవ


ప్రమాణ స్వీకారం చేస్తున్న బాపట్ల జిల్లా ఐక్య క్రిస్టియన్ జెఎసి

కులు దాసరి లుదర్ శాస్త్రి, బాపట్ల జిల్లా అధ్యక్షులుగా గుమ్మడి రత్నప్రకాష్ కార్యదర్శులుగా పొందుగల స్టాలిన్, నూనె ఏసోబు, సభ్యులుగా బడుగు డేవిడ్, యోనిచర ఆరోగ్యం, పులిపాటి రవి, రామేశ్వరం కుమార్, జాల రాజేష్, సంక్రాంతి మునలయ్య, శీలం వెంకటేశ్వర్లు, కొండ్రు ఆశీర్వాదం, బడుగు అంథోని, బాపట్ల కార్యదర్శిగా గుమ్మడి ఆనంద్‌లను ఎన్నుకున్నారు.

హెచ్ఎంపై క్రమశిక్షణ చర్యలు ఉండేనా?

◆ టిసి ఇచ్చిన విద్యార్థులు తిరిగి బడిలోకి ◆ విచారణ చేపట్టిన విద్యాశాఖ అధికారులు

ప్రజాశక్తి - చీరాల

తల్లిపై కోపంతో 10వ విద్యార్థికి టీసి ఇచ్చి పంపిన ఈపురిపాలెం జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం ధోరణిపై పత్రికలలో వచ్చిన కథనాలకు విద్యాశాఖ అధికారులు స్పందించారు. ఆరోపణలు ఎదుర్కొన్న హెచ్ఎం రత్నావళి తీరుపై అధ్యాపకులను, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులను విచారించారు. అక్కడ వాస్తవ పరిస్థితులను తెలుసుకున్నారు. స్కూల్లో ఆయాగా పనిచేస్తున్న అనూష హెచ్ఎంపై పిర్యాదు చేయటంతో ఆమె కుమారుడు అశోక్ కు టిసి ఇచ్చారు. ఆమె చేసేది ఏమి లేక స్కూల్ బయట నిరసనకు దిగటంతో విషయం వెలుగులోకి వచ్చింది. స్పందించిన విద్యాశాఖ అధికారులు శుక్రవారం ఆ విద్యార్థిని తిరిగి పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లి అనూష అధికారులుకు, మీడియా ప్రతినిధులుకు ధన్యవాదాలు తెలిపారు. కక్షపూరితంగా వ్యవహరించి విద్యార్థులకు టిసి ఇచ్చి బయటకు పంపించిన ఘటనపై విచారణ చేపట్టిన అధికారులు హెచ్ఎం రత్నవళీపై


ఈపూరుపాలెం జెడ్‌పి బాలుర పాఠశాలలో విచారణ బృంధం

ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి. ఈ విషయంపై ఎంఇఒ సుబ్రహ్మణ్యేశ్వరరావును వివరణ కోరగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కమిటీగా ఏర్పడి పాఠశాలలో విచారణ చేపట్టామని అన్నారు. ఆయా కుమారునితో పాటు మరో విద్యార్థికి కూడా టీసీ ఇచ్చినట్లు గుర్తించామని అన్నారు. వారిద్దరినీ తిరిగి స్కూల్లో జాయిన్ చేయించామని తెలిపారు. విచారణ పూర్తి నివేదికను ఉన్నత అధికారులకు అందిస్తామన్నారు.

పాఠశాలలో మాక్ అసెంబ్లీ పోలింగ్

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అసెంబ్లీ మాక్ పోలింగ్ శుక్రవారం నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం కర్ర అరుణ కుమారి సహకారంతో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గుర్రం మురళీ మోహన్ ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ చేపట్టారు. ఎంఇఒ2 నీలం దేవరాజ్ నమూనా ఎన్నికలను పర్యవేక్షించారు. ఓటు హక్కు మాత్రమే కాదని అది ప్రతి ఒక్కరి బాధ్యత అనే నినాదంతో ఎన్నికలు జరిగాయి. ఎన్నికలలో సమర్థవంతమైన, న్యాయబద్ధమైన అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి పంపించాలనే నినాదాలను చూపించారు. ఓటు అనే ఆయుధంతో నీతివంతమైన పాలన అందించే అభ్యర్థుల్ని గెలిపించుకోవాలని పలువురు సూచించారు.


విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఎన్నికలు జరిగే తీరును విద్యార్థులకు ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నీలం సాహ్నికి బొకే అందజేస్తున్న కలెక్టర్

సూర్యలంకకు విచ్చేసిన నీలం సాహ్నా

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

ఎపి రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ప్రధాన కార్యదర్శి నీలం సా హ్ని శుక్రవారం సూర్యలంకకు విచ్చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆమెకు స్వాగతం పలికారు. మర్యాద పూర్వకంగా పూల బొకే అందించారు. పలువురు ఉన్నతాధికారులు ఆత్మీయంగా ఆమెను పలకరించారు.


పిహెచ్‌సి డాక్టర్‌గా నిఖిలరెడ్డి ఛార్జీ స్వీకరణ

పిహెచ్‌సి డాక్టర్‌గా నిఖిల

ప్రజాశక్తి - మేదరమెట్ల

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన డాక్టర్‌గా పి నిఖిలరెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న డాక్టర్ ఎన్ వెంకటసుబ్బారావు ఉన్నత చదువులు అభ్యసించడానికి వెళ్లగా ఖాళీలో నిఖిలరెడ్డి బాధ్యతలు స్వీకరించారు.



సమావేశంలో ఎఒ కాశీవిశ్వనాద్

స్వచ్ఛతా హి సేవ

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని అక్కాయపాలెం, పాపాయ పాలెం పంచాయతీలలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కొరకు శుక్రవారం అర్జీలు స్వీకరించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా స్వచ్ఛతా హి సేవలో భాగంగా గ్రామ సభలు నిర్వహించారు. ఖరీఫ్ 2023పంట నమోదుకు సంబంధించిన ఫిజికల్ రసీదులను రైతులకు అందించారు. వరి ధాన్యం కొనుగోలుకు కరపత్రాలు రైతులకు ఇచ్చారు. ఎఒ ఐ కాశీవిశ్వనాథ్, పంచాయితీ కార్యదర్శి పూర్ణిమ, గ్రామ వ్యవసాయ సహాయకులు వినయ్ కుమార్, స్వాతి పాల్గొన్నారు.


బురదనీళ్లు తోడే ఇస్తున్న సర్పంచి ఆత్మారావు

వర్షపు నీళ్లు తొలగింపు

ప్రజాశక్తి - చిన్నగంజాం

రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని వాటర్ ట్యాంకర్‌తో చిన్నగంజాం సర్పంచ్ ఆత్మ రావ్ దగ్గరుండి శుక్రవారం తొలగించారు. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు చిన్నగంజాం – చీరాల నుండి ఒంగోలు వెళ్లే స్థానిక రైల్వే గేటు మలుపు వద్ద నీళ్ల నిలిచిపోయాయి. మురికి నీళ్లుగా మారి ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయి. ప్రజల ఇబ్బందులను గుర్తించి సర్పంచి తక్షణమే వాటర్ ట్యాంకుతో నీటిని తోడించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎ మస్తానరావు పాల్గొన్నారు.

ఏసీబీ దాడిలో పట్టుబడిన

ఎస్ఐ, కానిస్టేబుళ్లు సస్పెన్షన్

ఎస్పి వకుల్‌జిందాల్ వెల్లడి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లా పోలీస్ శాఖలో ఎవరైనా అవినీతికి పాల్పడితే ఉపేక్షించబోమని ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. ఏసీబీ దాడిలో పట్టుబడిన చుండూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ, ఇద్దరు కానిస్టేబుల్ లను శుక్రవారం జిల్లా ఎస్పీ సస్పెండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిన్న చుండూరు పోలీస్‌స్టేషన్‌లో జరిగిన ఏసీబీ దాడీలో బత్తుల గోవింద్ అను వ్యక్తి నుండి రూ.45 వేలు లంచంగా తీసుకుంటూ చుండూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బోరుగడ్డ భరత్ కుమార్, కానిస్టేబుల్స్ క్రాంతి కుమార్, గరికపాటి రవీంద్ర పట్టుబడ్డారన్నారు. ఏసీబీ దాడిలో పట్టుబడిన ముగ్గురినీ సస్పెండ్ చేయటం జరిగిందని తెలిపారు. చుండూరు సర్కిల్ సిఐ, ఇతరుల పాత్రపై కూడా విచారణ జరుపుతున్నామన్నారు. విచారణలో వారి పాత్ర ఉన్నట్లు నిర్ధారణ అయితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ అవినీతి చర్యలకు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

చిత్రలేఖన పోటీలు దోహదం

సృజనను వెలికితీసేందుకు

జిల్లా విద్యాశాఖాధికారి విఎస్ సుబ్బారావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థులలో సృజనాత్మకత, మేథస్సును వెలికితీసేందుకు చిత్రలేఖన పోటీలు దోహదం చేస్తాయని ఆర్‌జెడి, జిల్లా విద్యా శాఖాధికారి విఎస్ సుబ్బారావు తెలిపారు. ఒంగోలు జవహర్ నవోదయ విద్యాలయలో దాచూరి విజ్ఞాన కేంద్రం, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం చిత్రలేఖన పోటీలు జరిగాయి. కార్యక్రమానికి కమిటీ కన్వీనర్ కె.సుబ్రహ్మణ్యాచారి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డిఇఒ విఎస్ సుబ్బారావు మాట్లాడుతూ చిత్రలేఖన పోటీల ద్వారా విద్యార్థులు వారి మేథస్సుకు పదును పెట్టవచ్చన్నారు. మైండ్ మ్యాపింగ్ ద్వారా వారి సృజనాత్మకతను వెలికితీయవచ్చన్నారు. పోటీలు జరుపుతున్న నిర్వాహకులను డిఇఒ అభినందించారు. ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ కన్వీనర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులు సెల్‌ఫోన్స్‌కి ఎడిక్ట్ అవుతున్నారని, వాటి నుంచి బయటకు తీసుకొని రావటానికి చిత్రలేఖన పోటీలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు వారి మనస్సులోని చిత్రాన్ని ముద్రించుకొని పేపర్‌పై చిత్రించాలన్నారు. జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి నారాయణరావు మాట్లాడుతూ పిల్లలు అద్భుతాలు సృష్టించగలరని తెలిపారు. కో-కన్వీనర్ డిఎల్ ప్రసాద్ మాట్లాడుతూ 3 వభాతాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతో పాటు 4 కన్సోలేషన్ బహుతులు ఇవ్వటం జరుగుతుందన్నారు. బహుమతి ప్రదానోత్సవ తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు. దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ మెంటర్ డి.వీరాంజనేయులు మాట్లాడుతూ ట్రస్టు ద్వారా విద్య, వైద్యం, సాంస్కృతిక రంగాలకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు జి.ఉమా మహేశ్వరి, చిత్రలేఖన కమిటీ సభ్యులు వి.బాలకోటయ్య, బి.వెకంట్రావు. వినోద్, బాబు. పెన్షన్ అసోసియేషన్ నాయకులు జి.శేషయ్య, ఆర్.నారాయణ, ఉమామహేశ్వరరావు, హరిబాబు, బ్రహ్మయ్య, జెవివి జిల్లా కోశాధికారి బి.తిరుపతయ్య, టి.వెంకటేశ్వరరావు, సృష్టి ఆర్ట్ అకాడమీ తిమ్మిరి రీంద్ర, రంగుల సంధ్య, సుమారు 740 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు కన్వీర్ కె.సుబ్రహ్మణ్యాచారి ధన్యవాదాలు తెలియజేశారు. ఈవెంట్ మేనేజర్లుగా స్ఫూర్తి శ్రీనివాసరావు, వై.కళాసగర్ వ్యవహరించారు.



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న డిఇఒ సుబ్బారావు



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

బహిరంగ సభను విజయవంతం చేయండి

సిపిఎం పిలుపు

ప్రజాశక్తి-దొనకొండ

చంద్రబాబు విద్యుత్ ఛార్జీలు పెంచినప్పుడు బషీరాబాగ్ పోరాటంలో తెలుగు వాడీ సత్తా ఏమిటో చూపించామని, ప్రస్తుతం మళ్లీ అటువంటి మరొక మహోద్యమం కోసమే సిపిఎం ప్రజారక్షణభేరీ మోగిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు తెలిపారు. ఈ నెల 15వ తేదిన విజయవాడలో నిర్వహించే ప్రజారక్షణభేరి విజయవంతం చేయాలంటూ దొనకొండలో శుక్రవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపీ పాలనలో మొత్తం దేశం అస్తవ్యస్తంగా మారిందని, బిజెపీ బుల్‌డోజర్ రాజకీయాలతో అన్నదమ్ముల్లా సమైక్యంగా మెలగాల్సిన ప్రజల మధ్య విద్వేషాలు రాజేస్తుందన్నారు. బిజెపీ పాలనలో ఉన్న రాష్ట్రాల్లో మైనార్టీలకు భద్రత కరువైందని, మహిళలను నడిరోడ్డుపైన నగ్నంగా ఊరేగించి సిగ్గులేకుండా అదేదో తమ ఘనత అన్నట్లు విక్రవీగుతున్న వారిని మోడీ ప్రభుత్వం సమర్థిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను, రాష్ట్రాన్ని పూర్తిగా గాలికొదిలేశారని ప్రధాన పార్టీలు తమలో తాము అధికారం కోసం కుస్తీలు పడుతున్నాయని విమర్శించారు. ప్రమాదంలో పడిన రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలన్న, సామాన్య ప్రజలకు నిజమైన ఏరట లభించాలన్నా ప్రజలే ఐక్యంగా కదలాలని అందుకు సిపిఎం ఈనెల 15వ తేదిన విజయవాడలో నిర్వహించే ప్రజారక్షణభేరీలో బాధ్యతగా పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దర్శి డివిజన్ కార్యదర్శి టి రంగారావు, మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య పాల్గొన్నారు.

33 ఏళ్లుగా మూఢనమ్మకాలపై పోరాటం

- జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు బి.జవహర్

- జిల్లావ్యాప్తంగా చెకుముకి పాఠశాల స్థాయి పరీక్ష

ప్రజాశక్తి-చీమకుర్తి

గత 33 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాలలో జెవివి ఆధ్వర్యంలో మూఢనమ్మకాలపై పోరాటం సాగుతోందని జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి జవహర్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన చెకుముకి పాఠశాల స్థాయి పరీక్షా పత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సభకు ప్రధానోపాధ్యాయులు వీరాస్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామిరెడ్డి మాట్లాడుతూ నమ్మకానికి, మూఢనమ్మకానికి తేడాను గుర్తించాలని, జెవివి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఒంగోలు గెలాక్సీ అధినేత చలువాది బదరీనారాయణ, ఎంఈఒ ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడారు.. ఈ సంధర్భంగా చెకుముకి పరీక్షాపత్రాలు ఆవిష్కరించారు. మండలంలో 1500 మంది 8,9,10 తరగతుల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాశారు. కార్యక్రమంలో జెవివి మండల అధ్యక్ష, కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, చలువాది రమేష్, లయన్స్‌క్లబ్ నాయకులు ఎస్ అంజిరెడ్డి, జెవివి నాయకులు ఎస్‌కె శిలార్, వీరారెడ్డి, యూటిఎఫ్ అధ్యక్షులు ఎస్‌కె అక్బర్, చల్లా శ్రీను, పాఠశాల ఉపాధ్యాయులు దాసరి సుబ్బారావు, పిడి స్వరూపావాణి, రవి, భవాని పాల్గొన్నారు.

శాస్త్రీయ దక్పథం కలిగి ఉండాలి..

ఒంగోలు కలెక్టరేట్: విద్యార్థులు శాస్త్రీయ దక్పథం కలిగి ఉండాలని, మూఢనమ్మకాలు పాటించరాదని జనవిజ్ఞాన వేదిక నగర గౌరవాధ్యక్షులు, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ చాపల వంశీకష్ణ పేర్కొన్నారు. శుక్రవారం ఒంగోలు నగరంలోని కేరళ హైస్కూల్ లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 'ప్రపంచ సైన్స్ దినోత్సవం' నిర్వహించారు. కార్యక్రమానికి స్కూల్ అడ్మినిస్ట్రేటర్ బి.కల్పవల్లి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రకాశ్, కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ సిబి మైఖేల్, జనవిజ్ఞాన వేదిక ఒంగోలు నగర నాయకులు యస్‌వి శ్రీనివాస్, జి.ఉమామహేశ్వరి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ టెస్ట్ నిర్వహించారు.



శింగరాయకొండలో పరీక్ష పత్రాలు ఆవిష్కరిస్తున్న డాక్టర్ హరిబాబు



చీమకుర్తిలో చెకుముకి పరీక్ష పత్రాలను ఆవిష్కరిస్తున్న బి.జవహర్

మార్కాపురం రూరల్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి పరీక్షలు శుక్రవారం నిర్వహించారు. పరీక్షలకు 1200 మంది విద్యార్థులు హాజరయ్యారు. చెకుముకి సైన్స్ సంబరాల ప్రశ్నాపత్రాలను సీతారామశాస్త్రి హాస్పిటల్ వైద్యులు మరియు జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి.శరత్, ప్రిన్సిపల్ చింత వాణి రాధాకష్ణ, జన విజ్ఞాన వేదిక నాయకులు ఏనుగుల రవికుమార్, కె.మల్లికార్జున, నారాయణరెడ్డి ఆవిష్కరించారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.శ్రీదేవి, జన విజ్ఞాన వేదిక జిల్లా సమతా నాయకురాలు ఆర్ఎం. ఝాన్సీపాల్, ఎన్.ఉమాదేవి, సిహెచ్.పద్మజ ప్రశ్నా పత్రాలు ఆవిష్కరించారు. నారాయణ టెక్నో స్కూల్‌లో ప్రిన్సిపల్ చిదా కిషోర్ కుమార్, పాఠశాల డీన్ శశిధర్, ఎఒ సాయి, సైన్స్ ఉపాధ్యాయులు సునీల్, శేఖర్ రెడ్డి, నరసయ్య ప్రశ్నా పత్రాలు ఆవిష్కరించారు. కమలా హైస్కూల్‌లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లయ్య, రామాంజనేయులు, మండ్ల సాయిబాబా, ఆర్లగడ్డ ప్రశ్నాపత్రాలు ఆవిష్కరించారు. సాయి బాలాజీ పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ మస్తాన్, వైస్ ప్రిన్సిపల్ ఎనిబెర రాజశేఖర్, గోళ్ల సురేంద్ర, భీమిశెట్టి సుబ్బారావు, నాగేశ్వరరావు ప్రశ్నా పత్రాలు ఆవిష్కరించారు. వాసవీ హైస్కూల్‌లో పాఠశాల ప్రిన్సిపల్ కందెపు రంగయ్య, సైన్స్ ఉపాధ్యాయురాలు అపర్ణ ప్రశ్నా పత్రాలు ఆవిష్కరించారు. సాయి చైతన్య హైస్కూల్‌లో కరస్పాండెంట్ చంద్రశేఖర్, ప్రిన్సిపల్ శ్రీనివాసులు, సాయికష్ణ ప్రశ్నా పత్రాలు ఆవిష్కరించారు.

కనిగిరి: ఏపీ తెలంగాణ రాష్ట్రాలలో గత 35 సంవత్సరాల నుంచి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ఎంఈఓ, జెవివి నాయకులు మూలే బ్రహ్మారెడ్డి తెలిపారు. శుక్రవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ స్కూల్లో చెకుముకి పరీక్షను నిర్వహించారు.కనిగిరి మండలంలో 2,500 మంది ఈ పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెవివి నాయకులు జి శ్రీనివాసులు, పాఠశాల ప్రిన్సిపల్ వివి రమణయ్య, అధ్యాపకులు కిషోర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

దిరిశవంచలో..

కనిగిరి మండలం దిరిశవంచ జడ్పీ ఉన్నత పాఠశాలలో జెవివి జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ ఆధ్వర్యంలో చెకుముకి పరీక్షను నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం వి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దారవీడు : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల పరిధిలోని సానికవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల స్థాయి చెకుముకి పరీక్షలు నిర్వహించారు. ప్రశ్నాపత్రాలను విశ్రాంత ప్రొఫెసర్ నారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరంగనాయకులు, ఉపాధ్యాయులు ఆంజనేయులు, షరీఫ్, రాజు, శ్రీను, జెవివి యూత్ కన్వీనర్ గుంటక సూర్య ప్రకాష్ రెడ్డి ఆవిష్కరించారు.

యర్రగొండపాలెం: జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 8, 9, 10 తరగతుల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠశాల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. యర్రగొండపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బోయిలపల్లి, వీరభద్రపురం, గంజివారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, నలంద హైస్కూల్, కష్ణవేణి హైస్కూల్, షీలా మెమోరియల్ హైస్కూల్, చైతన్య హైస్కూల్, యాపిల్ హైస్కూల్‌లో ఈ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 800 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు శేఖర్, రియాజ్ పాల్గొన్నారు.

పుల్లలచెరువు : జెవివి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 8, 9,10 తరగతుల్లో చదువుతున్న విద్యార్థులకు పాఠశాల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.

శింగరాయకొండ: శ్రీ విద్యా నికేతన్ హైస్కూల్ నందులో శుక్రవారం జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి హరిబాబు పాఠశాల స్థాయిలో చెకుముకి ప్రశ్నాపత్రాలను ఆవిష్కరించారు. మండల ప్రధాన కార్యదర్శి కోటపాటి నారాయణ ప్రతాపరెడ్డి , మరియు ఈ పాఠశాల ఉపాధ్యాయులు ఒ. సుధాకర్, అరుణ పాల్గొన్నారు.



మార్కాపురంలో..


ఫోన్ ద్వారా ప్రజాపిర్యాదులు తీసుకుంటున్న ఆర్టీసీ డిఎం

డయల్ యువర్ డిఎంలో వినతులు

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

స్థానిక ఆర్టిసి డిపోలో శుక్రవారం డైలీ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించారు. ఫోను ద్వారా వివిధ రకాల వినతులు వచ్చాయని డిపో మేనేజర్ టి శ్రీనివాసరావు తెలిపారు. చీరాల - విజయవాడ బస్సులన్నీ చీరాలలోనే ఫుల్ అయి వస్తున్నాయని పొకల శ్రీనివాస్ పిర్యాదు చేసినట్లు తెలిపారు. కావున బాపట్ల నుండి విజయవాడకు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు నడపాలని కోరారు. కొండుబొట్ల వానిపాలెంకు చెందిన వి సునీల్ గతంలో బాపట్ల నుండి భద్రాచలం, చర్లకు ఎక్స్‌ప్రెస్ బస్సులుండేవని వాటిని పునరుద్దరించాలని కోరారు. బాపట్ల - పెదనందిపాడు రూట్లో బస్సులు పెంచాలని అప్పాపురం గ్రామానికి చెందిన షేక్ సుబానీ కోరారు. పై విషయాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.


సిధూర్ సమావేశంలో చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

సిధూర్ సంస్థ సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి - చీరాల

నీలమ్మ ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో అగ్రవర్ణాల పేదలకు సిద్ధూర్ సంస్థ చైర్మన్ టిజెపిఎస్ వర్ధన్, నంద వర్ధన్ ఎంతో మంది ఇల్లు లేని పేదలకు అండగా ఉంటూ సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మాట్లాడుతూ చీరాల ప్రాంతంలో బడుగు బలహీన వర్గాలు వారు ఉన్నారని అన్నారు. పేదలకు సేవలందించేందుకు సిదూర్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఇళ్లులేని పేదలకు సిధూర్ సంస్థ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దూరు సంస్థ అధినేత టీజేపీఎస్ వర్ధన్, నీలయ్య, నంద వర్ధన్, ఎం రామకృష్ణ, ఎం హరీష్, బి నాని, పి పేతురు, పి చినబాబు, కె దినకర్ పాల్గొన్నారు.


రైతు బరోసా సొమ్ము పత్రాలు అందిస్తున్న ఎంపిపి లలిత

రైతుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని, రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక వ్యవసాయ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎంపిపి డివి లలితకుమారి అన్నారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ కుద్దేటి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడారు. వ్యవసాయ పనిముట్లు కావలసిన రైతులు ఆర్‌బికె ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రానున్న రభీ సీజన్‌కు అవసరమైన మినుములు, పెసలు రాయితీపై అందించేందుకు ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు తెలిపారు. రభీ సీజన్‌కు మొక్కజొన్న, జొన్న సాగు చేసుకునే రైతులకు అవసరమైన ఎరువులు రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఎఒ జి వీరయ్య తెలిపారు. ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతులకు, ప్రభుత్వం అందించిన రైతు భరోసా సొమ్ము పత్రాలను పలువురు రైతులకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి తీరువీదుల ఉదయభాస్కరి, నాయకులు మల్లేశ్వరరావు, బాలాజీ, విఎఎలు రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం


భట్టిప్రోలులో జగనన్న బ్రోచర్ ప్రదర్శిస్తున్న వైసిపి నేతలు


యద్దనపూడిలో సంక్షేమ ఫ్లెక్సీ ఆవిష్కరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అబద్ధపు మాటలు చెప్పే బాబు సాకులు మానుకోవాలని, ఈ రాష్ట్రానికి జగనే ముఖ్యమంత్రి కావాలని కోరుతూ వైసిపి నేతలు ఇంటింటికి తిరిగి కరపత్రాలు శుక్రవారం పంపిణీ చేశారు. వై ఎపి నీడ్ జగన్ అనే కార్యక్రమంలో ఎంపీపీ డిబి లలిత కుమారి, జడ్పిటిసి ఉదయభాస్కరి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూర్లే రాంప్రసాద్, వైసిపి నాయకులు కె పిచ్చేశాస్త్రి, చిన్న బుజ్జి, చెన్నయ్య, నాగమల్లేశ్వరరావు, బాలాజీ, అబ్దుల్లా, ఎలమంద ఉన్నారు.

యద్దనపూడి : మండలంలోని పూనూరు, యద్దనపూడి గ్రామాల సచివాలయాల నందు సంక్షేమ పథకాలపై లభిదారులకు అందించిన నగదు వివరాలు తెలియజేస్తూ బోర్డులను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యద్దనపూడి ఎంపిడిఒ కృష్ణ కుమారి మాట్లాడుతూ ప్రభుత్వం గత నాలుగున్నరేళ్లుగా సంక్షేమ పథకాలను పేదలకు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు వలేరు రేణుకా బాలకోటేశ్వరరావు, సుధాకర్, కార్యదర్శులు శ్రీను, నాగేష్ పాల్గొన్నారు.

నిజాంపట్నం : ప్రజల గుండెల్లో నిలిచేలా సిఎం వైఎస్ జగన్ సంక్షేమ పరిపాలన సాగిస్తున్నారని వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య అన్నారు. మండలంలోని నిజాంపట్నం -2 సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో మాట్లాడారు. తొలుత వైసీపీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయం పరిధిలోని సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో బోటు యూనియన్ సర్పంచ్ మోపిదేవి శ్రీనివాసరావు, ఎంపిడిఓ ఎన్ నాగలక్ష్మి, సచివాలయాల కన్వీనర్ నాజర్ ఖాన్, కేవిఆర్ పాల్గొన్నారు.

చీరాల : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైసిపి పనిచేస్తు పేదలకు అండగా నిలిచిందని వైసిపి మండలం అధ్యక్షులు అసాది అంకాలరెడ్డి అన్నారు. మండలంలోని ఈపురిపాలెం సచివాలయం2లో ఆంధ్రప్రదేశ్‌కు జగననే ఎందుకు కావాలంటే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఒ నేతాజీ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఆర్‌బికె చైర్మన్ కావూరి రమణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బోయిన కేశవులు, జెసిఎస్ కన్వీనర్ బుర్ల సాంబశివరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నల్ల బోతుల రాజకుమార్, బిట్రా శ్రీనివాసరావు, పర్వతనేని శ్రీనివాసరావు, గుంటూరు వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.


నిజాంపట్నం సమావేశంలో వైసిపి నేత మోపిదేవి హరనాద్



చీరాల సమావేశంలో వైసిపి మండల అధ్యక్షులు అంకాళరెడ్డి

'జగనన్నకు చెబుదాం' ద్వారా సత్వర పరిష్కారం

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలో భూసమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. పట్టణంలోని కామేపల్లి కళ్యాణ మండపంలో జగనన్నకు చేబుదాం స్పందన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్‌బాషా మాట్లాడుతూ అద్దంకి మండలంలో భూములకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వచ్చాయని అన్నారు. భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ ముంపు ప్రాంతాల్లో బాధితుల సమస్యలు పరిష్కరించాలని గుండ్లకమ్మ ప్రాజెక్ట్ స్పెషల్ డిప్యూటీవ్ కలెక్టర్‌ను ఆదేశించారు. మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో రీ ఓపెన్ అర్జీలపై అధికారులతో కలెక్టర్ సమీక్ష చేశారు. మండలంలో గృహ నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సిహె శ్రీధర్, చీరాల ఆర్‌డిఒ సరోజిని, హౌసింగ్ పిడి ప్రసాద్, డిఇఒ రామారావు, ఆర్‌టిఒ ఎ చంద్రశేఖరరెడ్డి, డిడి రాజ్ దిబోరా, డిఎస్ఓ విల్లేమ్స్, డిఎం శ్రీలక్ష్మి, వ్యవసాయ శాఖ జెడి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, మత్స్యశాఖ జెడి సురేష్, తహశీల్దారు సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


స్పందనలో పిర్యాదులు తీసుకుంటున్న కలెక్టర్ రంజిత్‌బాష

ఘనంగా సిపి బ్రౌన్ జయంతి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్


ప్రజాదరణ కోల్పోయి దాదాపు అంతరించిపోయే దశకు చేరుకున్న తెలుగు సాహిత్యానికి ఊపిరిలూది ప్రాణ ప్రతిష్ట చేసిన ఆంధ్ర భాషోద్ధారకుడు సిపి బ్రౌన్ అని రావూరి నరసింహ వర్మ అన్నారు. సాహితీ భారతి ఆధ్వర్యంలో సిపి బ్రౌన్ 225వ జయంతి సభ నిర్వహించారు. సభకు అధ్యక్షత వహించిన రావూరి నరసింహ వర్మ మాట్లాడుతూ సిపి బ్రౌన్ తొలి తెలుగు శబ్ద కోశాన్ని, వ్యాకరణాన్ని ప్రశంసిం చారు. ఆంధ్ర గీర్వాణ ఛందము, ఆంధ్ర మహా భారతము, శ్రీమద్భాగవతాన్ని కూడా తెలుగు భాషలో ప్రచురించారని అన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ బ్రౌన్ దొర కలకత్తాలో జన్మించారని అన్నారు. గ్రీకు, లాటిన్, పార్సీ, సంస్కృత భాషలలో కూడా ప్రావీణ్యాన్ని సంపాదించారని అన్నారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ మరుగున పడిన వేమన పద్యాలను వెలికి తీసి, ఆంగ్ల భాషలో అనువదించి, తెలుగు సాహిత్యానికి ఖండాంతర కీర్తిని ప్రసాదించిన మహాత్ముడు సిపి బ్రౌన్ అని కీర్తించారు. ఈ సభలో ఉర్దూ సాహితీవేత్త మహమ్మద్ ఖాసిం, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామ చంద్ర మూర్తి, హిందీ పండితులు అబ్దుల్ ఖాదర్ జిలాని, ఎం జాకబ్, పువ్వాడ వెంకటేశ్వర్లు, రెంటాల మురళీ రాధాకృష్ణమూర్తి, అవ్వారి వెంకటేశ్వర్లు, తదితరులు బ్రౌన్ దొర సేవల గురించి ప్రసంగించారు.


సిపి బ్రౌన్ జయంతి సభలో రావూరి నరసింహవర్మ

టిడిపి బలోపేతానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - చీరాల

నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేసేందుకు కార్యకర్తలు అందరూ కృషిచేయాలని టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య కోరారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బాబు షఉరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. వైసిపి చేస్తున్న అరాచకాలను ప్రజలకు వివరించాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, అంగిరేకుల వెంకటేశ్వర్లు, పృధ్వి లలిత మోహన్, గుత్తి శివయ్య, యర్ర శివనాగమల్లేశ్వరి, పూసా హరిబాబు, క్రసూరి శీను, అమర్నాథ్, వినకోట జగదీష్, భువనగిరి గురునారాయణ, సింగరిసు కాళిదాసు, సజ్జ నిఖిల్, కర్ణ గిరీష్ పాల్గొన్నారు.


సమావేశంలో టిడిపి ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య



సమావేశంలో మాట్లాడుతున్న డిడి విజయనిర్మల

వరికి నీరు సమృద్ధిగా ఉండాలి

ప్రజాశక్తి - కర్లపాలెం

వరి పైరు చిరుపొట్ట దశ నుండి గింజ గట్టి పడేవరకు నీరు సమృద్ధిగా ఉండాలని, అప్పుడే మొక్కలు భూమిలోని పోషకాలను తీసుకొని గింజలు పూర్తిగా నిండడానికి అవకాశం ఉంటుందని వ్యవసాయ శాఖ డిప్యూటి డైరెక్టర్ విజయ నిర్మల అన్నారు. మండలంలోని బుద్దాం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన పొలం బడిలో ఆమె రైతులతో మాట్లాడారు. పొలంబడి కార్యక్రమం రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. చిరుపొట్ట దశలో తప్పనిసరిగా పొటాష్ ఎరువు వేసుకోవాలని అన్నారు. తద్వారా గింజలు నాణ్యంగా వచ్చి అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. దోమ, ఆకుముడత పురుగు ప్రస్తుత వాతావరణం పరిస్థితిలో ఎక్కువగా వస్తుందని తెలిపారు. దానికి 5శాతం వేపగింజల కాషాయాన్ని పిచికారీ చేయాలని సూచించారు. వేప గింజల కషాయం తయారీ విధానాన్ని రైతులకు వివరించారు. రైతులు విచక్షణా రహితంగా పురుగు మందు వినియోగించవద్దని అన్నారు. అటువంటి యాజమాన్య పద్ధతులు పాటించి పండించే పంటకు రేటుకు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం సర్టిఫికెట్ ఇప్పించి అధిక రేటుకు అమ్ముకునే అవకాశం కలిపిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎడిఎ లక్ష్మి, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త రాధాకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు బాజి, గోపి, సునీత, శివనాగరాజు, తిరుమలేష్ పాల్గొన్నారు.

దేవాదాయ భూముల స్వాధీనానికి ఆర్డినెన్స్

ప్రజాశక్తి - పర్చూరు

అన్యాక్రాంతమైన దేవాదాయ శాఖ భూములు సక్రమంగా కౌలు చెల్లించకుండా అనుభవిస్తున్న వారినుండి స్వాదీనం చేసుకునేందుకు ఆర్డినెన్స్ తీసుకొచ్చి చట్టసవరణ చేసినట్లు దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. దేవుని భూములను ఎవ్వరూ పట్టించుకోరనే ఉద్దేశంతో ఉన్నవాళ్లు ఇప్పటికైనా స్వచ్ఛందంగా వదులుకోవడం మంచిదని చెప్పారు. స్థానిక రాజ్యలక్ష్మి గార్డెన్స్‌లో శుక్రవారం జరిగిన వైసిపి నియోజకవర్గ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్లను అభివృద్ది చేయడం, మరమ్మత్తులు చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. రానున్న రెండు నెలల్లో పెండింగు బిల్లులు చెల్లించడంతోపాటు పనులు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. రాష్ట్రంలో సమర్ధవంతమైన పాలన ఉందని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొట్టు సత్యనారాయణ

ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రజలకు తాగునీళ్లు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఫిల్టర్‌బెడ్స్ మరమ్మత్తులు చేసేందుకు, అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణాలకు జెడ్‌పి నిధుల కేటాయింపులో ప్రాదాన్యత ఇవ్వాలని అన్నారు. ఉమ్మడి ప్రకాశం జెడ్‌పి ఇసిఒ జాలిరెడ్డిని ఆదేశించారు. పర్చూరు, పూరిమిట్ల రోడ్డుకు మూడేళ్ల క్రితం రూ.42కోట్లు నిధులు మంజూరైనా పనులు చేపట్టకపోవడం బాధకరమని అన్నారు. అంచనాలు రూపొందించే ఏజెన్సీ తప్పువల్ల ఎస్ఇ శ్రీనివాసరావు వివరణ ఇచ్చారు. వాటిని పర్యవేక్షించాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. స్మశాన వాటికలు, పాఠశాలల ప్రహరీలు, మెరకలు తోలేందుకు ఉపాధి నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలి వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆమంచి కృష్ణమోహన్ కోరారు. ఈ ప్రతిపాదనపై మంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో కలెక్టర్ పి రంజిత్‌బాష, జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీదర్, ఆర్‌డిఒ జి సరోజిని, ఇరిగేషన్ ఎస్ఇ బి మురళికృష్ణ, తహశీల్దారు సంధ్యశ్రీ, ఎంపిడిఒ ప్రద్యుమ్న కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ సతీష్‌చంద్ర పాల్గొన్నారు.

ఆరుతడి పంటలను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - వేటపాలెం

రారన్న రబి సీజన్‌కు ఆరు తడి పంటలను ప్రోత్సహించే విధంగా చర్యలు చేపట్టాలని ఆర్‌బికె చైర్మన్ పల్లపాలు శ్రీనివాసరావు కోరారు. మండలలోని రామన్నపేట రైతు భరోసా కేంద్రం నందు వ్యవసాయ బోర్డు సమావేశం శుక్రవారం నిర్వహించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ గురించి రైతులందరికీ తెలియచేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎఒ ఐ కాశీవిశ్వనాథం, జెవి రామారావు, సిహెచ్ వాసు, పులి సోమయ్య, ఎన్ ప్రభాకరరెడ్డి పాల్గొన్నారు.

తుది దశలో రీసర్వే

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలో భూములు రీ సర్వే ప్రక్రియ తుది దశలో ఉందని తహాశీల్దారు డి మల్లికార్జునరావు తెలిపారు. రీ సర్వే స్టోన్స్ రేపల్లెకు వచ్చిన సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్షా పథకం మండలంలో పూర్తయిందని అన్నారు. మండలంలో ఇంకా 10గ్రామాల్లో చివరి దశలో ఉన్నట్లు తెలిపారు. దాదాపు 100ఏళ్ల తర్వాత దేశంలో సమగ్ర రీసర్వేను చేపట్టిన మొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని అన్నారు. భూ హక్కు పత్రం ద్వారా భద్రత, నిర్ధారణ, భూ రక్ష, సర్వే రాళ్ళ ద్వారా సరిహద్దుకు భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియకు అవసరమైన వ్యయాన్ని ప్రభుత్వమే పూర్తిగా భరిస్తోందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. గ్రామ సచివాలయాలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా ఇప్పటికే సేవలు అందిస్తుండటంతో స్థానికంగానే భూమి రికార్డుల నవీకరణ సాధ్య పడుతుందని తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు ముందే మ్యుటేషన్, పట్టా సబ్ డివిజన్ ప్రక్రియ చేసుకోవచ్చని తెలిపారు. కావున ఇంకా రీ సర్వే కానీ గ్రామాల్లో రైతులు సహకరించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలతో ఆర్ధికాభివృద్ధి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను డ్వాక్రా మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి డివి లలితకుమారి అన్నారు. స్థానిక ఎఎంసి యార్డు ఆవరణలో మండల సమైక్య వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. మండల సమైక్య అధ్యక్షురాలు కర్ర స్వరాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. జెడ్పిటిసి ఉదయభాస్కర్ మాట్లాడుతూ మండల సమీక్షలో ఆర్ధిక అభివృద్ధిని ఎప్పటికప్పుడు రికార్డుల పరంగా సక్రమంగా నమోదు చేసుకోవాలని అన్నారు. మహిళలంతా ఐకమత్యంతో మండల సమైక్య అభివృద్ధికి తోడ్పాటు అందించుకోవాలని అన్నారు. ఇటీవల ఉత్తమ కోఆర్డినేటర్‌గా అవార్డును పొందిన రమాదేవితో పాటు ఉత్తమ సీసీగా గుర్తింపు పొందిన రజిని, పిఒపిఆర్డి ఊహారాణి, ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి ఉదయభాస్కరిలను యానిమేటర్లు, మహిళలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపిఎం శ్రీమన్నారాయణ, సీసీలు సాంబయ్య, హనూక్, అకౌంటెంట్ శిరీష పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

ఈనెల 14 నుండీ 20 వరకూ జరిగే గ్రంధాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు కోరారు. వారోత్సవాల బ్రోచర్లను, కరపత్రాలను స్థానిక శాఖా గ్రంధాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రంధపాలకురాలు డి ధనమ్మ, సుబ్బరామయ్య, చుండూరి కృష్ణమూర్తి, భానుచంద్ర మూర్తి, హరిప్రసాద్, కనక లింగేశ్వరరావు, ఎంవి రవీంద్రబాబు పాల్గొన్నారు.

కొల్లూరు : జాతీయ గ్రంథాలయ 56వ వారోత్సవాల సందర్భంగా పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు వ్యాస రచన, వకృత్వం, రంగవల్లుల పోటీలలో పాల్గొనాలని కోరారు. 14న మంగళవారం జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాల దినోత్సవం జరుగు తుందని తెలిపారు. 15న బుధవారం పుస్తక ప్రదర్శన ఉంటుందని తెలిపారు. 20న సోమవారం డిజిటల్ గ్రంథాలయం, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వార్షికోత్సవం సభలో పోటీల్లో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులు అందజేయనున్నట్లు గ్రంధపాలకులు తెలిపారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

బాపట్ల : గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని బాపట్ల శాఖ గ్రంథాలయ అధికారి ఎ శివాజీ గణేషన్ శుక్రవారం కోరారు. ఈనెల 14 నుండి 20 వరకు జరిగే 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు నమూనా పరీక్ష

ప్రజాశక్తి - పంగులూరు

విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి, వారిలో పోటీ తత్వాన్ని పెంచడం ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను, తెలివితేటలను బయటకు తీయవచ్చునని అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వడ్డేపల్లి వీరనారాయణ అన్నారు. పంగులూరు మండలంలోని చందలూరు గ్రామంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాలలో అజిత్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో శుక్రవారం ఎన్ఎంఎంఎస్ మోడల్ పరీక్ష శుక్రవారం నిర్వహించారు. ఈ పరీక్షకు చుట్టుపక్కల మండలాల నుండి 25పైగా పాఠశాలల నుండి 345మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షకు అవసరమైన ఆర్ధిక సహాయాన్ని ట్రస్ట్ చైర్మన్ వడ్డవలి వీరనారాయణ అందించడంతోపాటు దగ్గరుండి పరీక్షకు కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారు. పాఠశాల హెచ్ఎం చందలూరు గిరిజ అధ్యక్షతన జరిగిన సభలో వీరనారాయణ మాట్లాడుతూ తన కుమారుడు అజిత్ కుమార్ ఆశయాలు కొనసాగించడానికి ఇలాంటి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెపపారు. పాఠశాల పూర్వ హెచ్ఎం, ప్రస్తుతం వేటపాలెం మండలం కొత్తపేట హైస్కూల్ హెచ్ఎం గుమ్మా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే ఏ పరీక్షలోనైనా మంచి ఫలితాన్ని సాధిస్తారని అన్నారు. ఎన్ఎంఎంఎస్ మాదిరి పరీక్షకు హాజరైన ప్రతి పాఠశాలకు ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ బుక్స్‌ను ఉచితంగా అందజేశారు.



పరీక్షల సమాగ్రి సమకూర్చుతున్న వడ్డేపల్లి వీరనారాయణ

దొంగ మస్టర్లు వేస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - మార్టురు రూరల్

ఎన్ఆర్‌జిఎస్ ఉపాధి పథకం పనుల్లో దొంగ మస్టర్లు వేస్తె కఠిన చర్యలు తీసుకుంటామని డ్వామా పిడి డాక్టర్ బి అర్జునరావు ఫీల్డ్ అసిస్టెంట్లను హెచ్చరించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక శుక్రవారం నిర్వహించారు. 2022ఏప్రిల్1 నుండి 2023మార్చ్ 30వరకు 940పనులకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహించారు. 2022 - 2023 ఆర్ధిక సంవత్సరంలో రూ.14కోట్లు ఉపాధి పనులు జరిగాయని తెలిపారు. వీటిలో రూ.50వేల మేర అవినీతి జరిగినట్లు గుర్తించారు. ఆరుగురు ఉపాధి సిబ్బంది నుండి రికవరీ చేయాలని, మిగతా సిబ్బంది బాధ్యతారాహితంగా పనిచేయడంపై వివరణ తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించారు. పని ప్రదేశాల్లో ఫోటోలు సక్రమంగా అప్ లోడ్ చేయడం లేదని అన్నారు. అలాంటి అక్రమాలకు పాల్పడితే ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగిస్తామని హెచ్చరించారు. ప్రజావేదికలో జిల్లా విజిలెన్స్ అధికారి శోభన్, ఎపిడి రాజేష్, ఎంపిడిఓ గొరికపూడి నితిన్, ఎపిఓ డక్కుమళ్ల బుల్లెబ్బాయి, ఎంపిపి భూక్యా శాంతి భాయ్ పాల్గొన్నారు.



సమాజిక తనిఖీలో డ్వామా పిడి డాక్టర్ అర్జునరావు



సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్న బాధితులు

సక్రమంగా రీ సర్వే చేయాలి

ప్రజాశక్తి -బల్లికురవ రూరల్

ఎస్‌సి, ఎస్‌టిల భూములను సక్రమంగా రీ సర్వే చేయాలని సిపిఎం మండల కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు కోరారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రి సర్వే కూకట్లపల్లి గ్రామంలో సక్రమంగా జరగ లేదని అన్నారు. జగనన్న హద్దురాళ్ళు ఎస్సీ, ఎస్టీలకి ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూముల్లో వేయలేదని అన్నారు. జగనన్న భూ హక్కు పత్రాలు, పాస్ బుక్కులు ఇవ్వకుండా గత మూడు నెలల నుండి ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటున్నారని అన్నారు. కానీ పాస్ బుక్‌లు ఇవ్వకుండానే గ్రామంలో పెత్తందారుల ద్వారా బెదిరిస్తున్నారని అన్నారు. ఈ విషయమై తహశీల్దారు రవిబాబు దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన రెండు, మూడు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తామని ఆహమీ ఇచ్చారు. స్వయంగా తానే వచ్చి పరిశీలన చేస్తానని అన్నారు. అనంతరం తరహశీల్దారుకు వినతిపత్రాన్ని ఇచ్చి ధర్నా విరమించారు. కార్యక్రమంలో సిపిఎం కూకట్లపల్లి కార్యదర్శి పి రమణయ్య, పి శీను, కె వెంకటరావు, గొల్లపూడి అంజయ్య పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - రేపల్లె



ఎస్‌కె కౌసర్

సముద్రంలో వేట సాగించే మత్స్యకారులు రక్షణ పరికరాలను వినియోగిస్తూ అప్రతమత్తంగా ఉండాలని ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఎస్‌కె కౌసర్ సూచించారు. మండలంలోని రాజుకాల్వ, గంగడిపాలెం సచివాలయాల పరిధిలో మత్స్య సాగుబడి కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలోని మత్స్యకారులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాయితీలు, మత్స్యకార భరోసా గురించి మత్స్యకారులకు వివరించారు. ప్రభుత్వం అందించే ఆయిల్ సబ్సిడీ కార్డులను ఉపయోగించి బోట్లు రిజిస్ట్రేషన్, చేపలు పట్టడానికి లైసెన్సులకు సంబంధించిన ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత అధికారిని అడిగి తెలుసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో రాజుకాల్వ విఎఫ్ఏ జి వీరాంజనేయులు, సాగర మిత్ర బి నాగరాజు పాల్గొన్నారు.



విఆర్ఎ చంద్రశేఖరరావుకు వైద్యం చేస్తున్న దృశ్యం

పాముకాటుకు గురైన విఆర్ఏ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భూముల రీ సర్వే చేస్తూ మండలంలోని పెదపులివర్రు గ్రామానికి చెందిన విఆర్ఎ ఉన్నం చంద్రశేఖరరావు పాముకాటుకు గురయ్యాడు. ఐలవరం సమీపంలో భట్టిప్రోలు రెవెన్యూ పరిధిలోని భూములను సర్వే చేస్తు మాగాణి గట్లపై నడుస్తుండగా గడ్డిలో కనిపించక పాము కాటుకు గురయ్యాడు. దీంతో మండల సర్వేయర్ ఎం శ్రీనివాసరావు, ఆర్ఐ శివరామకృష్ణ, తోటి విఆర్వోలు కలసి హుటాహుటిన తెనాలి వైద్యశాలకు తరలించారు. తహశీల్దారు ధూళిపూడి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం తెనాలికి తరలించినట్లు ఆర్ఐ శివరామకృష్ణ తెలిపారు. వరి నాట్లతో నిండి ఉండటమే కాక, గట్లపై పచ్చి గడ్డి పెరిగిపోయి ఉండటంతో సర్వే పనులకు తిరగటానికి బిక్కు బిక్కుమంటూ వెళ్లాల్సి వస్తుందని సిబ్బంది తెలిపారు.

అవినీతి లేకుండా పథకాలు అందిస్తున్నాం..

- అందుకే జగన్‌ని మళ్లీ కావాలంటున్నారు..
- జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ


కార్యక్రమంలో మాట్లాడుతున్న బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్రంలో పేద ప్రజలకు పార్టీలతో, కులమతాలతో సంబంధం లేకుండా అవినీతి లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు అందించారు కాబట్టే ప్రజలందరూ మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కావాలని కోరుకుంటున్నారని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తెలిపారు. శుక్రవారం చీమకుర్తి గాంధీనగర్ సచివాలయం మరియు కె.వి.పాలెం గ్రామంలో వై ఏపి నీడ్స్ వైఎస్ జగన్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గాంధీనగర్ సచివాలయం పరిధిలో 5853 మంది లబ్ధి దారులకు 23 కోట్ల రూపాయలు.. డి.బి.టి మరియు నాన్ డి.బి.టి క్రింద, వివిధ సంక్షేమ పథకాల క్రింద నిధులు మంజూరు చేశామన్నారు. కావున మళ్లీ ప్రజలందరూ ఓటు వేసి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం గాంధీ నగర్ సచివాలయం పరిధిలో ఆయుస్మాన్ భారత్ క్రింద 1450 మందికి ఇన్సూరెన్స్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చీమకుర్తి మున్సిపల్ ఇంచార్జ్ చైర్మెన్ బాపతు వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ మాణిక్యమ్మ, వార్డు కౌన్సిలర్స్ కంజుల ప్రతాప్‌రెడ్డి, పత్తి కోటేశ్వరరావు, శేషాద్రి, చీమకుర్తి జెడ్పీటీసీ వేమా శ్రీనివాసులు, కన్వీనర్లు మస్తాన్‌రెడ్డి, మంచా హరికష్ణ, చీమకుర్తి పట్టణ అధ్యక్షుడు కిష్టిపాటి శేఖర్‌రెడ్డి, చీమకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా, ఎంపిడిఓ రాఘవేంద్ర పాల్గొన్నారు.

ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు

కలెక్టర్ దినేష్‌కుమార్


మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేషన్‌కుమార్ అన్నారు. 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక మూడో డివిజన్ పరిధిలోని బలరాం కాలనీ సచివాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కలెక్టర్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు నేరుగా అందించడంలో సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు చాలా గొప్పగా పనిచేస్తున్నారని అభినందించారు. ఒక్క బలరాం కాలనీ సచివాలయం పరిధిలోనే ఇప్పటి వరకు సుమారు రూ. పదహారు కోట్ల విలువైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని గుర్తు చేశారు. అర్హులై ఉండి ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాలకు నోచుకోని పక్షంలో వెంటనే సచివాలయ సిబ్బందిని సంప్రదించి, దరఖాస్తు అందజేయాలని సూచించారు. డివిజన్‌ల వారీగా ప్రజలకు ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల వివరాలను బోర్డుల ద్వారా సచివాలయాలలో ప్రదర్శించడం జరుగుతోందన్నారు. కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రేపటి నుంచి వాలంటీర్లు మరోసారి అన్నీ గృహాలను సందర్శించి ప్రభుత్వం అందించిన పథకాల ద్వారా వారు ఏమేమి లబ్ధిపొందారనే విషయాన్ని ప్రజలకు వివరిస్తారని తెలిపారు. ప్రతి వార్డు సచివాలయం పరిధిలో మూడు రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఏదైన కారణం చేత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాన్ని అందుకోలేకపోతే వారు తిరిగి సచివాలయల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమానికి ముందు వార్డు వెల్‌ఫేర్ సెక్రటరీ ఆయా డివిజన్‌లో పలు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారి వివరాలను సభలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మూడో డివిజన్ కార్పొరేటర్ గండు ధనలక్ష్మీ, వైసిపి నాయకులు షేక్ జిలాని, రాయపాటి అంకయ్య, మధు, కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ మనోహర్‌రెడ్డి, శానిటరి సూపర్ వైజర్ ఎస్ పిచ్చయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేత


విద్యార్థులతో బి.జవహర్, బదరీనారాయణ

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలో విద్యాభివృద్ధికి, అభివద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని చీమకుర్తి లైన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బి జవహర్, అధ్యక్షులు చలువాది బదరీ నారాయణ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రీడలలో పాల్గొని ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సభకు ప్రధానోపాధ్యాయుడు వీరాస్వామి అధ్యక్షత వహించారు. వారు మాట్లాడుతూ స్థానిక పాఠశాల అభివద్ధికి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తమ వంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడలలో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థినులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ బి జవహర్, చలువాది బదరీ నారాయణ, చీమకుర్తి ఎస్ఐ రామిరెడ్డి, ఎంఈఓ వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కార్యదర్శి చలువాది రమేషు, అంజిరెడ్డి, యుటిఎఫ్ నాయకులు నల్లూరి వెంకటేశ్వర రావు, ఎస్.కె శిలార్, ఎస్.కె అక్బర్, చల్ల శ్రీనివాస్, దాసరి సుబ్బారావు, పిడి స్వరూప వాణి పాల్గొన్నారు.

విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు: దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు

చంద్రబాబు ఒక విజన్ ఉన్న నాయకుడని..రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు మళ్లీ సీఎం కావాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పిలుపునిచ్చారు.జనం కోసం జనార్ధన్ మరియు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం శుక్రవారం ఒంగోలు నగరంలోని 1వ డివిజన్ (త్రోవగుంట బీసీ కాలిని, ఎస్సీ పాలెం)లో ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

నీళ్లు లేక అల్లాడుతున్నాం..

మున్సిపల్ అధికారులపై శివనగర్ కాలనీవాసుల ఆగ్రహం


అధికారులకు సమస్యను వివరిస్తున్న స్థానికులు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, సచివాలయ సిబ్బంది సందర్శించగా కాలనీ ప్రజలు సమస్యలపై నిలదీశారు. నీటి కష్టాలతో మేము అల్లాడుతుంటే మీకు పట్టదా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుధ్యం అధ్వానంగా ఉందని కాల్వలు నెలల తరబడి శుభ్రం చేసిన పాపాన పోలేదని వాపోయారు. దోమల కారణంగా విష జ్వరాల బారిన పడి అల్లాడుతున్నామనీ, వీధిలైట్లు సక్రమంగా వెలగక రాత్రులు చీకట్లతో ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. ఇబ్బందులు పడుతుంటే కనీసం పట్టించుకునే వారు లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారంలో రెండుసార్లు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయిస్తామని, వీధిలైట్లు మరమ్మతులు చేస్తామని, కాలువలు శుభ్రం చేయిస్తామని కమిషనర్ డివిఎస్ నారాయణరావు హామీ ఇచ్చారు. కనీసం వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే ప్రయత్నం చేయకపోవడం ఏమిటని సచివాలయ సిబ్బందిపై కమిషనర్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆయన వెంట మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ చెన్నకేశవులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

హమాలీల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం

- సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు
- కలెక్టరేట్ వద్ద హమాలీల ధర్నా


ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలోని హమాలీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థ హమాలీల యూనియన్ (సిఐటియు) రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద హమాలీల ధర్నా నిర్వహించారు. ధర్నాకు హమాలీల యూనియన్ జిల్లా అధ్యక్షుడు బిందె ఆంజనేయులు అధ్యక్షత వహించారు .ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు, హమాలీల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ జి రిటైర్డ్ అయిన హమాలీలు దాదాపు ఎనిమిది సంవత్సరాలైనా ఇంతవరకు పిఎఫ్ చెల్లించలేదన్నారు. వారిలో అర్హులకు రావాల్సిన పిఎఫ్ ద్వారా పెన్షన్ అందకుండా చేశారన్నారు. విధులలో ఉండి చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు రావలసిన పిఎఫ్, పెన్షన్ దాదాపు ఐదేళ్లు అయినా ఇప్పించటంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ అధికారులు వైఫల్యం చెందారన్నారు. ఈఎస్ఐకి సంబంధించి కార్మికుల నుంచి ప్రతినెలా డబ్బులు కటింగ్ చేస్తున్నారని, కార్డులు ఇవ్వకపోవటంతో ఏదైనా అనారోగ్య సమస్యలు వస్తే వేల రూపాయల ఖర్చు పెట్టుకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఈ విషయాన్ని పరిష్కరించాలని చేయాలని డిమాండ్ చేశారు ఇటీవల కాలంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈనెల 5న కొండేపి మండలం తాటాకులపాలెం వద్ద సరుకులు దించడానికి వెళ్లి లారీ తిరగబడిన ప్రమాదంలో చనిపోయిన చిట్టిబోయిన హనుమాన్ కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. గాయాలైన వారికి మస్టర్ వేయించి తగిన వైద్య సౌకర్యం చేయించాలని కోరారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికుని కుటుంబాన్ని ఇంతవరకు అధికారులు పరామర్శించకపోవడం, కనీసం చనిపోయిన కార్మికుని చూడటానికి రాకపోవడం ఆ శాఖ అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మతుని పోస్టుమార్టంకు తీసుకెళ్లిన తర్వాత సరుకులు ఉన్నాయా లేవా అని తనిఖీ చేయడానికి తీరికగా అధికారులు వెళ్లారని, దీంతో కార్మికుల ప్రాణాల కంటే వారి సరుకులే ముఖ్యమని అధికారులు భావిస్తున్నారన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే ఆ కుటుంబానికి సహాయం చేయాలని డిమాండ్ చేశారు. సరుకులు దించే స్టేజి–2 కాంట్రాక్టర్లు బిల్లులు ఇచ్చేటప్పుడు డబ్బులు కటింగ్ చేస్తామని ఒత్తిడి చేస్తున్నారని, ఈవిషయాన్ని నివారించాలన్నారు. కార్మికులకు రావాల్సిన డబ్బుల్ని సక్రమంగా చెల్లించేలా చర్యలు చేపట్టాలని కోరారు. బిల్లులు ప్రతినెల 10వ తారీఖు లోపు సక్రమంగా చెల్లించాలని, అర్ధ రాత్రి అన్ లోడింగ్ ఆపాలన్నారు. ప్రతి లారీకి క్లీనర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రమాదాలు మరింత ఎక్కువగా జరిగే అవకాశం ఉందన్నారు. గత నాలుగు ఐదు ఏళ్ళ నుంచి కొత్తగా చేరిన కార్మికులను పిఎఫ్ సంస్థలో చేర్చి వారికి సిపిఎఫ్ నెంబర్లు ఇవ్వాలని, ఈ విషయంలో అధికారులు తాత్సారాన్ని విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది కార్మికులకు ఇవ్వాల్సిన యూనిఫామ్ ఇంతవరకు ఇవ్వలేదని వెంటనే ఇచ్చి సహకరించాలని కోరారు. కార్మికులపై అధికారులు ఒత్తిడి మరింత పెరుగుతుందని, నివారించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం జెసి, పౌరసరఫరాల సంస్థ ప్రకాశం జిల్లా మేనేజర్ పి.గ్లోరియా వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి బత్తుల గోపాలరావు నాయకులు నాగరాజు, శేషయ్య, శ్రీనివాసరావు, కాశయ్య, శ్రీనివాసరెడ్డి, వెంకయ్య కోటేశ్వరరావు, జిల్లా లోని అన్ని ఎంఎల్ఎస్ పాయింట్ల నుండి కార్మికులు పాల్గొన్నారు.